

9లో...

## ప్రత్యేక వారోత్సవాలతో రోడ్డు భద్రతపై కార్యక్రమాలు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 10, ఏప్రిల్ 2026 16 పేజీలు


2 లో..




# అంగన్‌వాడీ వ్యవస్థను బలోపేతం చేయడమే.. ప్రభుత్వ లక్ష్యం

-రాష్ట్ర మంత్రి సీతక్క

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: క్షేత్రస్థాయిలో అంగన్వాడి సేవలను బలోపేతం చేయడానికి మొబైల్ ఫోన్‌లు ఎంతగానో దోహదపడుతాయని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని వయోవృద్దుల డే కేర్ సెంటర్ ప్రారంభించి అంగన్వాడి టీచర్లకు 1313 మొబైల్‌ఫోన్‌ల పంపిణీ, పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ఎమ్మెల్యేలు భూక్య మురళీనాయక్, కోరం కనకయ్య, కలెక్టర్ స్నేహశబరీష్, మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి మొబైల్ ఫోన్‌లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 12లక్షల వ్యయంతో వయోవృద్దుల కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని, స్వచ్ఛంద సంస్థల ద్వారా ఈ కేంద్రాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వృద్దాప్యంలో తల్లిదండ్రులను ప్రేమగా చూసుకోవాలని వారిని బస్టాండ్, రైల్వేస్టేషన్‌లలో వదిలేయడం తగదని సూచించారు. స్త్రీ, శిశు సంక్షేమశాఖను బలోపేతం చేయడం కోసం రాష్ట్రవ్యాప్తంగా వయోవృద్దులు, గర్భిణిలు బాలింతలు చిన్నపిల్లలకు వివిధ పథకాలను ప్రవేశపెట్టి వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2 లో..




# ర్యాగింగ్ బాధ్యులపై.. సస్పెన్షన్ వేటు

**వరంగల్ కెఎంసిలో ర్యాగింగ్ కలకలం**

**వారం రోజుల్లో చర్యలు తీసుకున్న అధికారులు**

**వరంగల్ క్రైం ఎప్రిల్ 9 ప్రభాతవార్త**

వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థుల మధ్య జరిగిన ర్యాగింగ్ పై అధికారులు చర్యలు తీసుకున్నారు. జూనియర్ వైద్య విద్యార్థులపై సీనియర్ వైద్య విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడిన ఘటనలో జూనియర్ వైద్య విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ జరిపి ఏడుగురు సీనియర్ వైద్య విద్యార్థులను ఆరు నెలల పాటు కళాశాల నుండి సస్పెన్షన్ విధించారు. ఆ పిదప హాస్టల్ ఇతరత్ర సదుపాయలు నిషేధం చేసి బయట నుండి విద్యను కొనసాగించేలా ఆదేశాలు ఇచ్చారు. ఈ ఘటన వివరాలు కళాశాల ప్రిన్సిపాల్ డా సంధ్య వెల్లడిస్తూ కళాశాలలో ఎన్ని కట్టు దిట్టమైన చర్యలు తీసుకున్నా రాగింగ్



16 లో..

## పైపుల ద్వారా సహజ వాయువు

# వినియోగాన్ని పెంచుతూ ఎల్‌పిజి ఆధారాన్ని తగ్గించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పైపుల ద్వారా సహజ వాయువు వినియోగాన్ని పెంచడం ద్వారా ఎల్‌పిజిపై తగ్గించాలనే లక్ష్యంతో, సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ మౌలిక వసతుల విస్తరణ ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన జిల్లా స్థాయి నగర గ్యాస్ పంపిణీ (సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సి జి డి ) నెట్‌వర్క్ విస్తరణ, వాణిజ్య ఎల్‌పిజి

## ర్యాగింగ్ బాధ్యులపై సస్పెన్షన్ వేటు

### మొదటి పేజీ తరువాయి..

భూతం విద్యార్థులను వదిలిపెట్టడం లేదని అన్నారు. ఇటీవల సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను మోకాళ్ళ పై కూర్చోబెట్టి ఇబ్బందులకు గురి చేసినట్లు రుజువు అయ్యిందని అన్నారు. రాగింగ్ అనగానే కొత్తగా కళాశాల విద్యార్థులు సీనియర్స్ మధ్య ఉంటుందని అందరూ భావిస్తారు. ఇక్కడ మాత్రం ఎంబీబీఎస్ రెండు, మూడవ సంవత్సరాలు చదువుతన్న విద్యార్థుల మధ్య రాగింగ్ జరిగింది. రెండవ సంవత్సరం ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థుల వాట్సప్ గ్రూప్ లో మూడవ సంవత్సరం విద్యార్థుల గురించి తప్పుగా మాట్లాడారన్న సమాచారం అందుకుని తమ గురించి జూనియర్స్ తప్పుగా మాట్లాడడం సరియైనది కాదని కోపానికి గురయ్యారు. హాస్టల్ టెర్రస్ పైకి 20 మంది జూనియర్ మెడికోస్ ను పిలిచి మోకాళ్లపై కూర్చో బెట్టి తప్పయిందని మరోసారి ఇలా చేయమని సారీ చెప్పించుకున్నారు. ఇది నచ్చని కొంతమంది జూనియర్ విద్యార్థులు నేషనల్ మెడికల్ కౌన్సిల్ నుంచి మొదలు పెట్టి దేశంలో సంబంధిత శాఖాధి కారులకు, వరంగల్ పోలీస్ కమిషనర్ కు కూడా బాధిత విద్యార్థులు ఫిర్యాదు చేశారు. దీంతో కళాశాల అధికారులు రంగంలోకి దిగి విచారణ జరిపి చర్యలకు సిద్ధం అయ్యారు. ఇలాంటి ఘటనలకు ఎవరు పాల్పడకూడదని జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

## అంగన్వాడి వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### మొదటి పేజీ తరువాయి..

నాయకత్వంలో ప్రభుత్వం వృద్దుల సంక్షేమం కోసం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని శాసనభలో వృద్దుల సంక్షేమ చట్టం ప్రవేశపెట్టి అమలుపరిచినందున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్‌టొప్పో, అనిల్‌కుమార్, జిల్లా వెల్ఫేర్ అధికారిణి సబిత, సిడిపిఓలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా రైల్వే సమస్యలపై.. ఎంపీ రఘురాంరెడ్డి ఢిల్లీలో కీలక భేటీ

**డోర్నకల్ మిర్యాలగూడ, డోర్నకల్ గద్వాల రైల్వే లైన్ల అలైన్మెంట్ మార్చాలి ..**

**ప్రత్యామ్నాయంగా వెన్నారం, కురవి, అబ్బాయి పాలెం, మరిపెడ, మోతె మీదుగా ఏర్పాటు చేయండి..**

**కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఎదుట రహదారి విస్తరణకు భూ మార్పిడి చేపట్టండి ..**

**ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఈడీని కోరిన రామసహాయం ..**

**రైల్వే నుంచి సానుకూల స్పందనతో..**

**త్వరలోనే పెండింగ్ పనులకు మోక్షం**

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న రైల్వే సమస్యలపై ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్, రైల్వే బోర్డ్ చైర్మన్, సికింద్రాబాద్ రైల్వే



జీఎంలను కలిసిన విషయం విదితమే. ఈ క్రమంలో తాజాగా గురువారం ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) వికాస్ కుమార్ జైన్ ను కలిసి కీలక సమస్యలను వివరించారు. కొత్త రైల్వే లైన్లు, స్టేషన్ల అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల పెంపుపై త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారానికి సానుకూల స్పందన లభించిందని ఎంపీ తెలిపారు. ప్రత్యామ్నాయ రైల్వే లైన్లు చేపట్టాల్సిందే..పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీదుగా వెళ్ళనున్న డోర్నకల్ మిర్యాలగూడ, డోర్నకల్ గద్వాల రీ అలైన్మెంట్ల కోసం గతంలో పలు విజ్ఞాపనలు చేశామని, రైల్వే అధికారులు సర్వే కూడా పూర్తి చేశారని గుర్తు చేశారు. సానుకూల స్పందన నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా వెన్నారం, కురవి, అబ్బాయిపాలెం, మరిపెడ, మోతె మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించారు. ఇందుకోసం వేగవంతంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ నుంచి న్యూ గొల్లగూడెం మీదుగా జాతీయ రహదారి అంశం ప్రస్తావన, భూ మార్పిడి పై విన్నపంరోడ్డు విస్తరణకు కొత్తగూడెం (బీడీసీఆర్) స్టేషన్ వద్ద 4,556 చ.మీ. (5,449 చదరపు గజాలు) రైల్వే భూమి అవసరమని, ఈ భూమికి బదులుగా ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద 9,969.5 చ.మీ. రాష్ట్ర ప్రభుత్వ భూమిని రైల్వేకు ఇచ్చేందుకు సిద్ధమని వివరించారు. ఈ మేరకు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కలెక్టర్ల నుంచి దక్షి ణ మధ్య రైల్వేకు 2025, నవం బర్ 14న ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.

## అనుమాన స్పదంగా యువతి మృతి

**ర్యాయపర్తి మండలం ఏకే తండాలో ఘటన**

వరంగల్ క్రైం /రాయపర్తి ఏప్రిల్ 9 ప్రభాతవార్త



ప్రేమ పేరుతో వేధింపులు తాళలేక యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్ జిల్లా రాయపర్తి మం డలంలో చోటు చేసుకుంది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం వర్ధన్నపేట నియోజకవర్గం రాయపర్తి మండలంలో ప్రేమ పేరుతో వేధింపులు తాళలేక మహేశ్వరి (21) అనే ఓ యువతి ఇంట్లో ఉరి వేసుకొని సూసైడ్ చేసుకుంది. ఆకతాయి కుర్రోడి వేధింపులు తట్టుకోలేక తమ కూతురు ఆత్మ హత్యకు పాల్పడిందని బాధితురాలు బంధువులు ఆరోపిస్తున్నారు. గురువారం వర్ధన్నపేట మార్చురీ వద్ద మృతురాలి బంధువుల ఆందోళనకు దిగి వరంగల్ ఖమ్మం హైవే పై బైఠాయించి ఆందోళన చేశారు. స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన కారులకు సర్ది చెప్పి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించు కున్నారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని మృతుని బంధువులు ఖరఖండిగా చెబుతున్నారు.

# 13 నుంచి అరైవ్ అలైవ్ కార్యక్రమం

**వీడియో కాన్ఫిరెన్స్ లో సీఎస్ రామకృష్ణ..**

**రహదారి ప్రమాదాల నియంత్రణకు సమన్వయంతో చర్యలు: డీజీపీ**

కొత్తగూడెం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, డీజీపీ శివధర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో"అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ఈనెల 13 నుండి 18 వరకు నిర్వహించడంపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణ మాట్లాడుతూ... రవాణా శాఖ, హోం శాఖలు సంయుక్తంగా ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. దేశంలో రహదారి ప్రమాదాలు అధికంగా ఉండటం వల్ల చెడు పేరు వస్తోందని, రాష్ట్రంలో రోజుకు సుమారు 20 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఈ ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ రహదారి భద్రత అనేది ప్రమాదాల నివారణలో కీలకమని పేర్కొన్నారు. గత సంవత్సరం నిర్వహించిన అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రమాదాలు కొంత మేర తగ్గినట్లు తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. 13 న గ్రామస్థాయిలో రహదారి భద్రతపై గ్రామసభలు నిర్వహించి, రహదారి భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి



కమిటీలో 8 నుండి 9 మంది సభ్యులు ఉండి, అందులో కనీసం ముగ్గురు మహిళలు ఉండాలని సూచించారు. రహదారుల సమస్యలు, ప్రమాదాలకు కారణాలు చర్చించి, భద్రత ప్రతిజ్ఞ చేయించాలని పేర్కొన్నారు. 14 న అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఎన్జీవోలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటి కారణాలను విశ్లేషించి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. కనీసం కొన్ని బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటిని ప్రమాదరహితంగా మార్చాలని అన్నారు. 15 న చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు నిర్వహించి, పాఠశాలల వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులకు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలపై బోర్డులు ఏర్పాటు చేయాలని, సురక్షిత బస్సు ప్రయాణంపై పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. కాలనీలు, కమ్యూనిటీ హాళ్లలో అవగాహన సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. 16 న సోషల్ మీడియా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రభుత్వ ఉద్యోగులు రహదారి భద్రతలో ఆదర్శంగా నిలవాలని తెలిపారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, ఆటో, లారీ, బస్సు డ్రైవర్ల లైసెన్సులు, పత్రాల తనిఖీలు చేపట్టాలని సూచించారు. 17 న గోల్డెన్ అవర్ రెస్పాన్స్ ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించి, పోలీసు, అంబులెన్స్ సిబ్బందికి ప్రథమ చికిత్స, బాధితుల సంరక్షణ, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని తెలిపారు. అత్యవసర కాల్స్ (100/112) వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. 18 న ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కౌన్సెలింగ్ నిర్వహించి, వేగ పరిమితి బోర్డులు, లేన్ క్రమశిక్షణ, రహదారి సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాల బస్సుల భద్రత తనిఖీలు, డ్రైవర్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పాఠశాలల వద్ద సురక్షిత జోన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో గుర్తించిన 38 బ్లాక్ స్పాట్లను ప్రమాదరహితంగా మార్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి స్థానికంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మండల, మున్సిపల్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి పూర్తి కార్యాచరణ సిద్ధం చేయాలని తెలిపారు. రహదారి భద్రతపై వినూత్న కార్యక్రమాలు చేపట్టి, కళాజాత బృందాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. రాత్రివేళ రహదారులపై జంతువుల సంచారం వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు పశుసంవర్ధక శాఖతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. అధిక ఎల్ఈడి లైట్ల వినియోగం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నందున వాటిపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని, రహదారుల వెంట ఉన్న అక్రమ ఫ్లెక్సీలు తొలగించాలని ఆదేశించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, పిల్లలు, తల్లిదండ్రులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. రహదారి భద్రత వారంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేయాలని తెలిపారు. ఆటో, లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు వైద్య శాఖ అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలని, ఆర్టీసీ ద్వారా కూడా డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి రేపు సాయంత్రం నాటికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... జిల్లాలో రహదారి భద్రతను అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకొని పోలీసు శాఖ అన్ని విభాగాలతో సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలైన అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం లోపించడం వంటి అంశాలపై ప్రత్యేక డ్రైవులు నిర్వహిస్తామని చెప్పారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, డిపిఓ సుధీర్, ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు, డి సి హెచ్ ఓ రవిబాబు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాస్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కళను నెరవేర్చింది ఇందిరమ్మ ప్రభుత్వం

**నల్లబెల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

పేద ప్రజలకు ఆర్థికంగా అండగా నిలిచి సొంతింటి కళను నెరవేర్చింది ఇందిరమ్మ ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం నల్లబెల్లి మండలంలోని బజ్జు తండా గ్రామానికి చెందిన జాటోత్ ప్రీతి రాజు దంపతుల ఇందిరమ్మ ఇంటికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నునావత్ ఖాసిం అధ్యక్షతన గృహ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని



అన్ని గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకొని లబ్ధిదారులు గృహప్రవేశాలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలా అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కదురు కట్టయ్య, మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ చరణ్‌సింగ్, నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య బావుసింగ్, గుండ్లపాడు సర్పంచ్ శ్రీనివాస్, నందిగామ సర్పంచ్ భూక్య భాస్కర్, నారక్కపేట గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమార్ స్వామి, గ్రామ నాయకులు వీరన్న, రాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు తోడుగా సఖీ కేంద్రం





**చెన్నారావుపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

బాలికలకు యువతులకు మహిళలకు తోడుగా సఖీ కేంద్రం ఎల్లప్పుడు ఉంటుందని కేంద్రం కేర్ వర్కర్ స్వప్న, చైల్డ్‌లైన్ సూపర్‌వైజర్ కల్పనలు అన్నారు. చైల్డ్‌లైన్ మహిళా శిశు, దివ్యాంగులు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్నటువంటి సఖీ కేంద్రం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం బాలికలకు పోక్స్ చట్టాలపై సఖీ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు సఖి కేంద్రం అందించే సేవలపై వివరించారు. లైంగిక దాడులు వేదింపుల నుండి తాము రక్షణ కల్పించేందుకు సిద్ధంగా ఉంటామన్నారు. మహిళలకు పోలిస్ కౌన్సిలింగ్, న్యాయ సహాయం, వైద్య సదుపాయం, వంటి వసతులు 24 గంటలు అందుబాటులో ఉంటాయన్నారు. 18 సంవత్సరాలు లోపు బాలికలకు ఫోక్స్ చట్టం వర్తిస్తుందన్నారు. ఎవరికైనా ఇలాంటి ఇబ్బందులు ఎదరైతే 1098కు సంప్రదించాలన్నారు. అలాగే ఆపద సమయంలో 100, 181, 14567 నెంబర్లపై సైతం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లాకు సైబర్‌మాఫియా టోకరా..!
## - "వికసిత్ భారత్" పేరుతో లక్ష మాయం..!!

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

సైబర్ నేరగాళ్లు సామాన్యులనే కాకుండా ప్రజాప్రతినిధులను కూడా వదలడం లేదు. తాజాగా జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డి సైబర్ మోసానికి గురయ్యారు. కేంద్రప్రభుత్వ పథకం పేరుతో ఆయనను నమ్మించిన కేటుగాళ్లు ఒక లక్ష రూపాయలను కాజేశారు. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

**- పథకం పేరుతో ఎమ్మెల్యేకు ఎర..:**

కేంద్ర ప్రభుత్వానికి చెందిన "వికసిత్ భారత్" పథకంకింద అర్హులకు పదిలక్షల వరకు రుణాలు ఇప్పిస్తామని ఎమ్మెల్యేకు ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి తాను రాష్ట్ర ఆర్థిక శాఖలో అడిషనల్ సెక్రటరీ అనంతరామిరెడ్డిని అని పరిచయం చేసుకుని నమ్మబలికించాడన్నారు. ఈసందర్భంగా తన నియోజకవర్గంలోని నిరుపేదలకు మేలు జరుగుతుందన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే ఆ ప్రతిపాదనకు అంగీకరించి, సుమారు 40మంది అర్హుల జాబితాను అందజేశారన్నారు.

**- ప్రాసెసింగ్ ఫీజు పేరుతో మోసం.:**

దరఖాస్తు గడువు ముగిసిపోతుందని భయపెట్టి, ఒక్కోదరఖాస్తుకు రూ.2,500చొప్పున మొత్తం ఒకలక్ష ప్రాసెసింగ్ ఫీజును ఫోన్ పేద్వారా పంపాలని నేరగాడు కోరాడు. ఇది నిజమని నమ్మిన ఎమ్మెల్యే సదరు మొత్తాన్ని బదిలీచేసినట్లు తెలిసింది.

**- పోలీసులకు ఫిర్యాదు...:**

నగదు పంపిన తర్వాత కూడా మళ్ళీ డబ్బులు అడగడంతో అనుమానం వచ్చిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఆ వ్యక్తి ప్రభుత్వ అధికారి కాదని గుర్తించారు. వెంటనే హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈఘటనపై పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రభుత్వ పథకాలపేరుతో వచ్చే ఇలాంటి ఫోన్‌కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు నగదు బదిలీ చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు.

## పసికందు కిడ్నాప్ కేసులో క్షేత్రస్థాయి విచారణ

**జనగామ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలోని చంపక్‌హిల్స్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో బుధవారంరాత్రి జరిగిన ఆరు రోజుల పసికందు కిడ్నాప్‌యత్నంపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్, జనగామ ఏసీపీ పండరి చేతన్‌తో కలిసి గురువారం సాయంత్రం పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. డీసీపీ ఆసుపత్రిలోని ఎన్ఐసీయు విభాగం, ప్రసూతి వార్డులను సందర్శించి భద్రతాలోపాలను పరిశీలించారు. సీసీటీవీ ఫుటేజీని తనిఖీచేసి, నిందితురాలు ఏ మార్గంలో శిశువును తరలించిందో ఆరా తీశారు. ఘటన జరిగిన సమయంలో విధుల్లో ఉన్ననర్సులు, సెక్యూరిటీ సిబ్బందిని డీసీపీ, ఏసీపీ విచారించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్



**నెక్కొండ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

నెక్కొండ పట్టణంలోని గుండ్రపల్లి రోడ్డు గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఎస్టీకాలనికీ చెందిన బన్న రాజు అనారోగ్యంతో మరణించగా నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్‌లు పార్థివాదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగం శ్రావణి, ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు రామరావు, రాము, ఇటికలా సంజీవ తదితరులు పార్థివదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

**చెన్నారావుపేట, ఏప్రిల్ 9, ప్రభాతవారనత**

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎం సిపిఐయూ పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ ఉన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్‌పీ మార్క్ పేడ్ 2400 మద్దతు ధర మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు సెంటర్లను చేయడం ఎంతో మంచిదన్నారు. చెన్నారావుపేట మండల సెంటర్లో గ్రామాలలోను కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయాలి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. రవాణా సౌకర్యం ఇబ్బందికరంగా రైతులకు ఉందన్నారు మధ్య దళారులు మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు వారి నుండి రైతులను కాపాడేందుకు ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఈదులకుంట చెరువు కట్ట మరమ్మత్తు చేయాలని ఎంఆర్వోకు వినతి



**దుగ్గొండి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

మండలంలోని మద్రిపల్లి గ్రామంలో ఈదులకుంట చెరువు కట్ట మరమ్మత్తు చేయాలని స్థానిక ఎంఆర్వో ముస్కు సమ్మక్కకు గురువారం సర్పంచ్ డ్యాగం సుజాత-సుధాకర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తూముల మత్తడిల పునరుద్దరణతో పాటు చెరువులో ఉపాధిహామి పనికి చెరువు శిఖం హద్దులను నిర్ణయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎరుకల పద్మ రాజు, శివాజీ, కుక్కముడి రాజేందర్, డ్యాగం శివాజీ, పొన్నాల మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జనాభ గణనకు అధికారులు సిద్ధంగా ఉండాలి



**దుగ్గొండి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

జనాభ గణన 2027 గృహ జాబిత బ్లాక్ ఏర్పాటు మ్యాప్‌ల గణన బ్లాక్‌లు కచ్చితంగా రూపొందించాలని జిల్లా అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బీపీవోలకు, పంచాయతీ కార్యదర్శులకు జనాభ గణపై సమావేశం జరిగింది. గృహ జాబిత బ్లాక్‌లు ఏర్పాటు చేసేటప్పుడు గ్రామ వార్డు సరిహద్దులు, రోడ్లు భవనాలు స్పష్టంగా గుర్తించి మ్యాపులు సిద్ధం చేయాలన్నారు. జనాభ లెక్కలను సమర్ధవంతంగా చేయాలన్నారు. గ్రామ పాలన అధికారులు సాదాబైనామాను త్వరగా చేయాలన్నారు. ఈ వేసవి కాలంలో గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా ప్రజలు నీటి సమస్యతో ఇబ్బంది పడకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లెక్కల అరుందతి, ఎంఆర్వో ముస్కు సమ్మక్క, ఏఎస్‌వో పవన్‌కుమార్, ఆర్ఐలు రాంబాబు, మల్లయ్య, శరత్‌కుమార్, రజిని, సంతోష్, దేవేందర్, రాజ్యలక్ష్మి, అనిల్‌కుమార్, శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని అదనపు కలెక్టర్‌కు వినతి

**నర్సంపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**



పట్టణంలోని 280 సర్వే నెంబర్ బైపాస్ రోడ్డులో చింత వీరలక్ష్మి నిర్మించిన అక్రమ ఇంటితో పాటు 15 ఫీట్ల రోడ్డు ఆక్రమించిందని ఇట్టి నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని బీసీ సంక్షేమ సంఘం నాయకుడు వంగ రవి జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. చింత వీరలక్ష్మి 15 ఫీట్ల రోడ్డును ఆక్రమించి పెన్సింగ్ చేయడం వల్ల 20 కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ఇట్టి విషయమై నర్సంపేట మున్సిపాలిటి అధికారులకు చెప్పనప్పటికి ఫలితం లేదన్నారు. తాను ఎస్సీ మహిళనని ఎవరైనా తన జోలికి వస్తే ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు పెడతానని బెదిరింపులకు గురి చేస్తుందన్నారు. ఇట్టి విషయమై పోలీసులకు చెప్పినప్పటికి కూడా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా అదనపు కలెక్టర్ చొరవ చూపి అక్రమ నిర్మాణాన్ని రద్దు చేయాలని కోరారు.




# గంగారంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

**122 పశువులకు టీకాలు**

**వేసిన పశువైద్య బృందం**

**భారత్ పశుధన్ యాప్‌లో**

**వివరాల నమోదు**

కాటారం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

మండలంలోని గంగారం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 122 ఆవులు, గేదెలకు పశువైద్య బృందం టీకాలను వేసినట్లు వెల్లడించారు.

**ప్రతి 6 నెలలకు ఒకసారి టీకా తప్పనిసరి...**



ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ.. పశువులకు గాలికుంటు వ్యాధి పికార్నో అనే వైరస్ ద్వారా సోకుతుందని వివరించారు. ఈ వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే 4 నెలల వయస్సు దాటిన ప్రతి పశువుకు ఖచ్చితంగా టీకా వేయించాలని సూచించారు. ప్రతి 6 నెలలకు ఒకసారి ఈ టీకాలు వేయించడం ద్వారా పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. వేసిన టీకా వివరాలను వెంటనే భారత్ పశుదాన్ యాప్ లో నమోదు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**చెవిపోగులు తప్పనిసరి...**

గ్రామ సర్పంచ్ సహకారంతో రైతులకు ఈ వ్యాధిపై అవగాహన కల్పించారు. టీకా వేయించుకున్న ప్రతి పశువుకు గుర్తింపు కోసం చెవిపోగులు వేయించుకోవాలని, తద్వారా పశువుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదై ప్రభుత్వ పథకాలు పొందేందుకు వీలుంటుందని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశుసంపదను కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, గ్రామస్తులు మరియు రైతులు పాల్గొన్నారు.

## దాహార్తి తీర్చడమే పాలకవర్గ లక్ష్యం

**గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు**

మహాదేవపూర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త




మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో మండుతున్న ఎండల దృష్ట్యా ప్రజలకు, భక్తులకు ఇబ్బందులు కలగకుండా కాళేశ్వరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి బస్టాండ్ ఆవరణలో ఉచిత త్రాగునీటి చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. కాళేశ్వరం వచ్చే భక్తులకు ప్రజలకు త్రాగునీరు ఇబ్బందులు లేకుండా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, వార్డు సభ్యులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై పంచాయతీ అధికారుల ఉక్కుపాదం

**అనుమతి లేని కట్టడాలు నిలిపివేత**

**నిర్మాణ సామాగ్రి సీజ్ చేసిన పంచాయతీ సిబ్బంది**

**అక్రమ ఇళ్ల నిర్మాణానికి బ్రేక్,**

**ట్రాక్టర్ ద్వారా మెటీరియల్ తరలింపు**

కాటారం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు కొరడా ఝులిపించారు. కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఓ ప్రాంతంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ఈ మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో పంచాయతీ సిబ్బంది రంగంలోకి దిగారు. నిర్మాణ స్థలానికి చేరుకున్న పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది, తక్షణమే పనులను నిలిపివేయాలని ఆదేశించారు. యజమాని ఎటువంటి అనుమతి పత్రాలు చూపకపోవడంతో కఠిన చర్యలు తీసుకున్నారు. అక్కడ నిల్వ ఉంచిన ఇటుకలు, ఇసుక మరియు ఇతర నిర్మాణ సామాగ్రిని పంచాయతీకి చెందిన ట్రాక్టర్ ద్వారా కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి మాట్లాడుతూ.. గ్రామంలో ఎవరైనా ఇంటి నిర్మాణాలు చేపట్టాలంటే ఖచ్చితంగా గ్రామ పంచాయతీ నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనుమతులు లేని పక్షంలో నిర్మాణాలను కూల్చివేయడమే కాకుండా, కఠినమైన జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. అక్రమ కట్టడాల వల్ల భవిష్యత్తులో డ్రైనేజీ మరియు రోడ్ల విస్తరణకు ఇబ్బందులు కలుగుతాయని, కాబట్టి నిబంధనలు పాటించాలని గ్రామస్తులను కోరారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.




## కాటారం పి హెచ్ సి లో హెచ్‌ఐవిఎయిడ్స్ అవగాహన

కాటారం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



కాటారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు అన్ని ఆరోగ్య ఉపకేంద్రాల్లో డాక్టర్ ఎం. మోనిక హెచ్‌ఐవి/ఎయిడ్స్ వ్యాధి గురించి ప్రజలకు వివరణాత్మక అవగాహన కల్పించారు. ఏఎంసీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య మాట్లాడుతూ..చాలామందికి తమ హెచ్‌ఐవి స్థితి తెలియకపోవడం వల్ల సరైన సమయంలో పరీక్ష చేయించుకోవడం ముఖ్యమని, దీనివల్ల ఆరోగ్యకరమైన జీవితం గడపవచ్చని తెలిపారు.డాక్టర్ మోనిక హెచ్‌ఐవి నాలుగు మార్గాల ద్వారా మాత్రమే సోకుతుందని చెప్పారు. అసురక్షి త లైంగిక సంబంధాలు, కలుషిత సూదులు/సిరంజుల ద్వారా, కలుషిత రక్త ప్రవాహం, హెచ్‌ఐవి సోకిన తల్లి నుంచి బిడ్డకు, నివారణకు వివాహానికి ముందు శృంగారం మానండి, వివాహం తర్వాత భాగస్వామితో మాత్రమే, ప్రతిసారి కండోమ్‌లు సరిగ్గా ఉపయోగించండి ఆని, డిస్పోజబుల్ సిరంజులు, ప్రభుత్వ గుర్తింపు బ్లడ్ బ్యాంకుల రక్తాన్ని మాత్రమే తీసుకోండని సూచించారు.హెచ్‌ఐవి సోకిన తల్లికి అవసర మందులు వాడితే బిడ్డకు సోకకుండా నివారించవచ్చని, ప్రతి గర్భిణీ ఐసిటిసి లేదా పీసీటిసి కేంద్రాల్లో ఉచిత పరీక్ష చేయించుకోవాలని, ఇక్కడ సలహాలు, ఇతర సేవలు లభిస్తాయన్నారు. గర్భకాలంలో డాక్టర్ సలహాలు పాటిస్తే బిడ్డకు సోకే అవకాశం 0 నుంచి 5!!కి తగ్గుతుందన్నారు. చికిత్స అండ్ అదనపు సలహాలుహెచ్‌ఐవి పాజిటివ్ అయితే ఇఆర్టి మందులు వెంటనే ప్రారంభించాలని, క్షయవ్యాధి (టీబీ) అవకాశం ఉంటుంది కాబట్టి ఏఆర్టి మందులతో పాటు కోట్రీమాక్స్ జోన్, ప్రొఫైల్ ఆక్సిజన్ వంటి మందులు రోజుకు ఒకటి తీసుకోవాలన్నారు. ప్రేమించే వారి కోసం జాగ్రత్తలు పాటించండి, సురక్షి త లైంగిక సంభోగాలు అనుసరించండి, భాగస్వామికి చికిత్స ఇవ్వండి, లక్షణాల ఆధారంగా ఉచిత మందులు పొందండని కోరారు.కార్యక్రమంలో డాక్టర్ మోనిక, ఏఎం సీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, హెల్త్ సూపర్వైజర్ పద్మావతి, జిల్లా ఎపిడెమిక్ టీమ్ సభ్యులు కాపర్తి రాజు, హెల్త్ అసిస్టెంట్ టి. సమ్మయ్య, ల్యాబ్ టెక్నీషియన్ పుష్పలత, మహిళా హెల్త్ అసిస్టెంట్లు లక్షి  ్మ, శ్యామల, స్టాఫ్ నర్స్ కృపావరం, ఫార్మసిస్టులు రసియా, ఇమ్మానియేల్ సురేష్, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, పద్మ, మధ్య సిబ్బంది,



## విధులు బహిష్కరించిన పంప్ హౌస్ కార్మికులు

**ఉద్యోగ క్రమబద్ధీకరణ కోసం నిరసన**

మహాదేవపూర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



కాళేశ్వరం జెన్కో పంపు హౌస్‌లో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్స్ కార్మికులు టీవీఎఇ జేఏసీ పిలుపున మేరకు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. విద్యార్హతల ఆధారంగా పదోన్నతులు కల్పించి ఆర్టిజన్ కార్మికులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. నిబంధనల ప్రకారం కన్వర్షన్ అమలు చేయాలని, కార్మికులు ప్రధాన డిమాండ్లు చేశారు. తమ సమస్యలు పూర్తిగా పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని వారు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల ఆర్థిక సహాయం

పలిమెల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



మండలంలోని సర్వాయిపేట గ్రామానికి చెందిన కల్లుగి సంజీవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. గురువారం ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పలిమెల మండల యూత్ అధ్యక్షులు లంగారి రవీందర్, దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సంజీవ్ భార్య శ్రావణి మరియు కుటుంబ సభ్యులను ఓదార్చిన రవీందర్, తమవంతు సహాయంగా 50 కిలోల బియ్యం మరియు రూ.5,000 నగదు అందజేశారు. ఈ కష్ట సమయంలో మృతుని కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే సంజీవ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సప్పిడి యేసయ్య, అనపర్తి కిష్టాస్వామి, కల్లుగి వెంకట్, దుర్గం నల్లగొండ, కుమ్మరి మహేష్, కాటేల రాజశేఖర్, ఎర్కరి అర్జయ్య, సప్పిడి అశోక్, ఎల్లూరి చంద్రయ్య, రొక్కాలి అశోక్, తిప్పనపల్లి రవీందర్, కల్లుగి సాగర్, కుమ్మరి బాపు, తిప్పనపల్లి రాజు తదితరులు ఉన్నారు.

## మృత కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం

పలిమెల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



మండలంలోని సర్వాయిపేట గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన కల్లుగి సంజీవ్ కుటుంబ సభ్యులను సర్పంచ్ లంగారి రాజు పరామర్శించి ఓదార్చారు. దశదిన కర్మల నిర్వహణకు రూ. 4,000 ఆర్థిక సాయం అందించారు. అనంతరం సర్పంచ్ లంగారి రాజు మాట్లాడుతూ...సంజీవ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు బౌతు సమ్మయ్య, కుమ్మరి సుదర్శన్, దుర్గం మల్లయ్య, కుమ్మరి బాబురావు, జనగామ మహేష్, కల్లుగి ఎర్ర సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ సిరిశెట్టి రాజన్న, మాజీ సర్పంచ్ జనగామ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లుట్ల గ్రామాన్ని ఆదర్శంగా గ్రామంగా తీర్చిదిద్దుతా..

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**లింగాలఘణపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నాదని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. గురువారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనగామ జిల్లాలోనే మొట్ట మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. అదే 16లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం



లింగాలఘణపురం మండలానికి సంబంధించిన 16మంది లబ్ధిదారులకు 5లక్షల 08వేల రూపాయల విలువగల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీచేసి నెల్లుట్ల గ్రామప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల్లుట్ల గ్రామం నియోజకవర్గంలోని పెద్ద గ్రామాలలో ఒకటని నెల్లుట్ల గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శ గ్రామంగా నిలిపే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇప్పటికే నెల్లుట్ల గ్రామంలో కోటి రూపాయలతో మెయిన్ రోడ్డు నిర్మాణం, 25లక్షలతో అతి పెద్ద మహిళా కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసుకున్నామని తెలిపారు. అలాగే రెండో విడతలో మరో 50ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానన్నారు. ఇల్లులేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని చెప్పారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కనిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బెన్షాలోమ్, స్థానిక సర్పంచ్ రామకృష్ణ, మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివకుమార్, తహసీల్దార్, ఎంపిడివో, వ్యవసాయ శాఖ అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఎం ధన్‌ధాన్య యోజన పథకం సమర్థవంతంగా అమలుచేయాలి

**జనగామ టౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజన పథకాన్ని సమర్థంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజన పథకం అమలుపై జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకంలో నిర్దేశించిన లక్ష్యాలవంటి పంటల ఉత్పాదకత పెంపొందించడం, సుస్థిర వ్యవసాయ పద్ధతుల



అవలంబన, రైతులకు సులభతరంగా రుణ సహాయం అందించడం, ప్రత్యామ్నాయ పంటలసాగు, వ్యవసాయ అనుబంధ పరిశ్రమల అభివృద్ధి, మేలైన నీటి యాజమాన్యం, వ్యవసాయ రంగంలో సాంకేతికత అభివృద్ధి గురించి చర్యలు చేపట్టాలని సూచించారు. పీఎండీడీకేవై పథకం అమలులో జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలబెట్టేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి, లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ అధికారి అంబికాసోనీ, ఉద్యానశాఖ అధికారి రవికాంత్, పశుసంవర్ధక శాఖ అధికారి మురళీధర్ రావు, మత్స్యశాఖ అధికారి రాణాప్రతాప్, మార్కెటింగ్ శాఖ అధికారి రామకృష్ణ, సహకారశాఖ అధికారి కోదండరాములు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి వసంత, లీడ్ బ్యాంక్ మేనేజర్ మూర్తి, కేవీకే మామ్నూర్ శాస్త్రవేత్త, నాబార్డ్ ఏజీఎం, ఇతర అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**దేవరుప్పుల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలం లోని మాధాపురం గ్రామం, దుబ్బతండలలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పిల్లల కోసం ఇంటింటి (బడి)బాట పట్టారు. ఉపాధ్యాయులతో పాటు ప్రజాప్రతినిధులు ఇల్లిల్లు తిరుగుతూ తమ పిల్లలను మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరగోని రమేశ్ మాట్లాడుతూ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన గుణాత్మక విద్య అందించబడుతున్నదన్నారు. తమ పాఠశాలలో డిజిటల్ విద్యా బోధన, వందలాది పుస్తకాలతో కూడిన గ్రంథాలయం, ప్రయోగశాలలు కలిగి కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా బోధనను అందిస్తున్నామన్నారు. ఇలాంటి సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. హెచ్ఎం నల్ల లలిత మాట్లాడుతూ 20మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో, మరో 20మంది ఉన్నత పాఠశాలలో చేరనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇరు పాఠశాలల



ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ పంజాల శ్రీధర్, ఏపిపిసి చైర్మన్ వసంత, ఉపాధ్యాయులు పసునూరి సోమరాజు, గౌరిశెట్టి మాధవి, రాయబారపు అశోక్, బైరి అశోక్, దివిటి వెంకటేశ్వర్లు, సలాది సత్తయ్య, శ్రీశైలం, సూర్జిత్, జీవన్, శ్రీను బాబు, అంగన్వాడి టీచర్స్, దుబ్బ తండ ఉపసర్పంచ్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ చట్టం నిర్వీర్యంచేసే చర్యలు మానుకోవాలి

**దేవరుప్పుల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే మానుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జనగామ జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని నీర్మాల గ్రామంలో ఆయన కూలీలు చేస్తున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో ఆయన సమావేశమై మాట్లాడుతూ వామపక్ష పార్టీలు ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఆ స్థానంలోనే విబి రాంజీ పథకాన్ని తీసుకువచ్చి గ్రామీణ పేదలను తీవ్ర అన్యాయానికి గురి చేస్తోందన్నారు. ప్రభుత్వం వెంటనే ఆ పథకాన్ని రద్దుచేసి ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉపాధి కూలీలకు బిల్లులు సకాలంలో చెల్లించాలన్నారు. ప్రభుత్వం ఐరిస్ పద్ధతిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామీణ పేదలతో ఆందోళన చేపడతామన్నారు. అదేవిధంగా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు ఎడమ వెంకట నరసింహారెడ్డి, ఎడమ సత్తి రెడ్డి, సింగారపు పరుశురాములు, నక్క పూలమ్మ, కాడబోయిన రజిత, మేడ లక్ష్మి, రామ మల్లమ్మ, ఎడమ లక్ష్మి, మల్లిపెద్ది లక్ష్మీనమ, కొత్త నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**బచ్చన్నపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

కేంద్రప్రభుత్వ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర నాయకులు బల్ల శ్రీనివాస్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలో బిజెపిపార్టీ మండలఅధ్యక్షులు బంగారు మహేశ్ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణ అభియాన్‌లో భాగంగా ప్రశిక్షణ తరగతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు బల్ల శ్రీనివాస్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి హాజరై మాట్లాడుతూ ప్రతీకార్యకర్త ప్రజల్లో ఉండాలని బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతీపథకాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. తెలంగాణలో కూడా వచ్చేది బిజెపి ప్రభుత్వం అని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు హామీల పేరిట ప్రజలను మోసం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శశిధర్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, తమ్మడపల్లి గ్రామ సర్పంచ్ బెజాడి సిద్దులు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి కక్కర్ల గణేష్, మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్‌షాపులపై ఉక్కుపాదం..20కేసులు నమోదు

**బచ్చన్నపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

జ బచ్చన్నపేట మండలంలో అక్రమ బెల్ట్ షాపుల నిర్వహణపై ఇటీవల వార్త దినపత్రికలో ప్రచురితమైన "మత్తులో జోగుతున్న యువత" అనే వార్తా కథనంపై సీఎం. కార్యాలయం నుంచి వివరణ కోరగా.. జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ అధికారికంగా స్పందించింది. ఆ వార్తలోని అంశాలపై సమగ్ర విచారణ జరిపి, అక్రమార్కులపై తీసుకున్న చర్యలను వివరిస్తూ జిల్లా ఎక్సైజ్ అధికారి కె.అనిత ఒక ప్రకటన విడుదల చేశారు. మండలపరిధిలో అక్రమ మద్యం విక్రయాలపై జనగామ ఎస్.హెచ్.ఓ నేతృత్వంలో ప్రత్యేక దాడులు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# ప్రత్యేక కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు కృషిచేస్తా



**నర్మెట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

వరి ధాన్యం, మొక్కజొన్నల విక్రయాలలో రైతులు దళారులను ఆశ్రయించవద్దని, కొనుగోలుకేంద్రాలలో వ్యవసాయ మార్కెట్లో నేరుగా అమ్ముకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. నర్మెట మండలంలోని మచ్చుపాడు, వెల్దండలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత, గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కజొన్నలకు 2400 మద్దతు ధర ఉందని రైతులు తొందర పడి అమ్ముకోవద్దని ఆయన తెలిపారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తనదృష్టికి తేవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు మావుడు మౌనిక, లకవత్ భానోత్ శంకర్ నాయక్, బాలాజీ, ఏవో వాకిరెడ్డి కర్ణాకర్ రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో ఆకుల వెంకట మల్లికార్జున్, ఎంపీఓ ప్రమీల, ఏఈఓ శంకర్, జగదీష్, అనిత, గోనెల కన్నయ్య, పార్టీ నాయకులు నర్సింగారావు, చింతకింది సురేష్, పెద్ది రాజిరెడ్డి, వీరటి సుధాకర్, ఎండి గౌస్, నగ్రా వెంకటరమణారెడ్డి, పగడాల నరసయ్య, పాల్గొన్నారు.

# గడ్డిమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**బచ్చన్నపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**



ఆరోగ్యం సహకరించక అనారోగ్యంతో బాధపడుతూ మనస్తాపం చెందిన ఓ వ్యక్తి గడ్డి మందుతాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కట్కూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులకు మృతుడి చిన్న కుమారై బొడ్డు భార్గవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. కట్కూరు గ్రామానికి చెందిన బొడ్డు బాలనర్సయ్య(46) గత నాలుగు సంవత్సరాలు కిడ్నీ సమస్యతో బాధపడుతు అనారోగ్యం పాలయ్యాడని, గురువారం ఉదయం మృతుడు తన భ్యార్యతో నేను గడ్డిమందు తాగుతున్నా అని చెప్పుకుంటు గడ్డిమందు తాగడని ఈ విషయంపై భార్య చుట్టుపక్కల వాళ్లకు తెలియాజేయగా చికిత్స నిమిత్తం బాలనర్సయ్యను జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు మరణించారు. అనారోగ్యంతో జీవితంపై విరక్తిచెంది ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడు చిన్నకుమార్తె తెలిపింది. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**తరిగొప్పుల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలంలోని అక్కరాజుపల్లి, సోలిపురం, అంకుషాపూర్ గ్రామాలలో ఐకెపి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేతతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం అందించే సరైన గిట్టుబాటు ధర పొందాలన్నారు. ధాన్యండబ్బు చెల్లింపులో ఆలస్యంకాకుండా అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా ఖాతాల్లో జమయ్యేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామాల సర్పంచ్‌లు మంచినీళ్ల రాజు, దండెం శ్రీను, బైకని రమ బాలరాజ్ యాదవ్, ఎంఆర్ఓ మోసిన్ ముస్తాభా, ఇన్‌చార్జి ఎంపిడిఓ దేవేందర్ రెడ్డి, నాయకులు పింగిలి జగన్మోహన్ రెడ్డి, జొన్నగోని సుదర్శన్ గౌడ్, యాకుబ్, కిషన్ గౌడ్, సాయి రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ సభ్యులు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్" కార్యక్రమం విజయవంతం చేయాలి

## సీఎస్ రామకృష్ణరావు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.

రాష్ట్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో చర్యలు చేపడుతోందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి డిజిపి శివధర్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ (ఆరోగ్యం) క్రిస్టినా జోంగ్తు, సెక్రటరీ (ప్లానింగ్) గౌరవ్ ఉప్పల్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, సీఐపీఆర్ ప్రియాంకతో కలిసి 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన"అరైవ్ అలైవ్" కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు రోడ్డు భద్రత చర్యలు చేపట్టినప్పటికీ ప్రమాదాలు తగ్గకపోవడం ఆందోళనకరమన్నారు. వాహనాల సంఖ్య పెరగడం, అధిక వేగం, సరైన డ్రైవింగ్ శిక్షణ లేకపోవడం, నిరక్ష్య డ్రైవింగ్ వంటి అంశాలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని వివరించారు. జిల్లా కలెక్టర్లు స్థానిక అవసరాలకు అనుగుణంగా సృజనాత్మక చర్యలు తీసుకుని



రోడ్డు ప్రమాదాలను తగ్గించాల్సిందిగా ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాలను తరచుగా నిర్వహిస్తూ ఏప్రిల్ 13 నుండి 18 వరకు జరిగే "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం, బాధ్యతాయుత డ్రైవింగ్‌ను ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయం, ప్రజల భాగస్వామ్యం, నిరంతర అవగాహన కార్యక్రమాలు విజయానికి కీలకమని తెలిపారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి మాట్లాడుతూ, ఇది సాధారణ కార్యక్రమం కాదని, అన్ని శాఖల సమన్వయంతో అమలు చేస్తున్న సమగ్ర కార్యక్రమమని అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా పాదచారులు, ద్విచక్ర వాహనదారులే బాధితులవుతున్నారని పేర్కొంటూ, వారికి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు అవసరమన్నారు. గత మూడు నెలల్లో రోడ్డు భద్రత చర్యల్లో గణనీయ పురోగతి సాధించామని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, వారం రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల వివరాలు:ఏప్రిల్ 13 గ్రామ స్థాయి రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు, ఏప్రిల్ 14:డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు భద్రత ప్రమాణ స్వీకారం, ఏప్రిల్ 15చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ డే" - పిల్లలకు సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన, ఏప్రిల్ 16: ప్రభుత్వ ఉద్యోగులకు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై ప్రచారం, ఏప్రిల్ 17:గోల్డెన్ అవర్" పై శిక్షణ కార్యక్రమాలు, ఏప్రిల్ 18:ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ జి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు వార్త

# హోమియోపతి దినోత్సవం సందర్భంగా ఉచిత ఆయుష్ వైద్య శిబిరం

## ములుగులో యోగా క్యాంపు

## ఉచిత చికిత్సలకి ప్రజలకు ఆహ్వానం

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, హోమియోపతి పితామహుడు డా. స్యామ్యూల్ హానీమన్ జయంతి సందర్భంగా ఈ రోజు ములుగు జిల్లాలో ఉచిత ఆయుష్ వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఆయుష్ డైరెక్టర్ డా. శ్రీకాంత్ బాబు, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డా. ప్రమీల దేవి ఆదేశాల మేరకు జిల్లా ఆయుష్ ఇంచార్జ్ డా. సంధ్య, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ మేనేజర్ డా. లీ చంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఉదయం 6:30 నుండి 7:30 గంటల వరకు బండారుపల్లి రోడ్డులోని గిరిజన భవనంలో ఉచిత యోగా శిబిరం నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 9:30 గంటల నుంచి ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత ఆయుష్ వైద్య శిబిరం జరుగుతుంది. ఈ శిబిరంలో ఆయుర్వేదం, యునాని, హోమియోపతి వైద్యులు పాల్గొని ఆర్థరైటిస్, గ్యాస్ట్రిక్, కిడ్నీ, చర్మ వ్యాధులు, రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులకు ఉచిత చికిత్స అందించనున్నారు. హోమియోపతి ఔషధాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత

## అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని

## అదనపు కలెక్టర్ మహేందర్ జీ ఆదేశాలు.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,

జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ జీ ఆదేశించారు. గురువారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 20 నుండి 27 వరకు గివీశీళీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతాయని వివరించారు. ఓపెన్ ఎస్సెస్సీ, ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షల కోసం ములుగులో 4 కేంద్రాలు, ఏటూరునాగారం లో 6 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, వైద్య సదుపాయాలు, నిరంతర విద్యుత్ సరఫరా, రవాణా సౌకర్యాలు వంటి అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తిచేయాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవో వెంకటేష్, డీఈఓ సిద్ధార్థ, డీఎస్పీ కిషోర్, డీపీవో వెంకయ్య, డీఎంహెచ్ఓ గోపాల్ రావు, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఆనంద్, ఆర్టీసీ, ఆర్టీవో శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా జిల్లాకలెక్టర్ దివాకర్ టి.ఎస్‌కు ఘన జన్మదిన వేడుకలు.

## మెగా రక్తదాన శిబిరానికి విస్తృతంగా పాల్గొనాలి టీజీఓ

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. సంపత్ రావు మాట్లాడుతూ, ఈ నెల 13వ తేదీన (సోమవారం) నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరంలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, ఎన్జీవో అసోసియేషన్లు, స్వచ్ఛంద సేవా సంస్థలు పెద్ద సంఖ్యలో పాల్గొని కనీసం 500 యూనిట్ల రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి, కిరణ్ కుమార్, కొమరయ్య, ఉపాధ్యక్షులు రాజు, శ్రీనివాస్, యశ్వంత్, రఫిక్, రహీం, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణాని అడ్డుకున్న పోలీసులు

ప్రభాతవార్త వాజేడు

పశువుల అక్రమ రవాణాన్ని వాజేడు పోలీసులు అడ్డుకున్నారు. వాజేడు ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం తెల్లవారుజామున కొంతమంది వ్యక్తులు పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో మండపాక గ్రామ శివారులో వాహన తనిఖీ నిర్వహించి , కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు పశువులను నాలుగు బొలెరో వాహనాలలో దాదాపుగా ముప్పై రెండు పశువులను అక్రమంగా నిర్బంధించి, రవాణా చేస్తున్నారని గుర్తించి వారిని పట్టుకుని, విచారించినట్లు ఆయన తెలిపారు. అక్రమ రవాణా చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పశువులను భూపాలపల్లి జిల్లాలోని రాంపూర్ గ్రామంలోని గోశాలకు తరలించారు. ఎవరైనా పశువులను నిర్బంధించి అక్రమ రవాణా చేస్తే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని వాజేడు ఎస్సై జక్కుల సతీష్ హెచ్చరించారు.

# తవ్వకాలలో టెలికాం కేబుల్స్ రక్షణకు జాగ్రత్తలు తప్పనిసరి

## అధికారులకు కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశాలు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



జిల్లాలో అభివృద్ధి పనుల తవ్వకాల సమయంలో టెలికాం, టీఫైబర్ కేబుల్స్ దెబ్బతినకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఐటిఎస్ డిప్యూటీ డైరెక్టర్ డి. భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా టెలికాం కమిటీ సమావేశంలో కలెక్టర్, కమిటీ చైర్మన్‌గా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు హాజరయ్యారు. అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల నిర్మాణ సమయంలో శాఖల మధ్య సమన్వయం తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. తవ్వకాలు ప్రారంభించే ముందు సంబంధిత కాంట్రాక్టర్లు పనుల వివరాలను"సీబడ్డు" యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. టెలికాం కేబుల్స్ దెబ్బతినడం వల్ల డిజిటల్ సేవలకు అంతరాయం కలుగుతోందని పేర్కొంటూ, ఈ సమస్యల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. టెలికాం సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

## టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షులు అజ్మీర రాజు నాయక్

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



ప్రభుత్వ ఉద్యోగుల,ఉపాధ్యాయుల, పెన్షనర్ల, సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక గిబినిరితిది రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు వెంకటాపూర్ మండలం బూరుగుపేట ఆశ్రమ పాఠశాల విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టి.ఆర్టి.ఎఫ్.జిల్లా అధ్యక్షులు అజ్మీర రాజు నాయక్ మాట్లాడుతూ ఎంతోకాలంగా ఆశతో ఎదురుచూస్తున్న పెండింగ్ బిల్లులు డిఏలు, పిఆర్సి, సిపిఎస్, సమస్యల వంటి కీలక అంశాలు సంవత్సరాలుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న ప్రభుత్వం పరిష్కరించడం లేదని రాష్ట్ర జాక్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన ఉద్యమ కార్యాచరణలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. అందులో భాగంగానే సమావేశం ఏర్పాటు చేసుకొని నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఇకముందు రితిది ఆధ్వర్యంలో చేపట్టబోయే నిరసన ఉద్యమాలు తీవ్రతరం కాకముందే ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.. ఈ యొక్క నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ బాబు, సురేఖ, శరత్ బాబు, దయాకర్, జవహర్ లాల్, జాను, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నాంచారమ్మ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ గా పల్లకొండ భాస్కర్

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



మే 1 నుండి జరిగే నాంచారమ్మ జాతర కోసం ఉత్సవ కమిటీని . రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీని నియమించుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా పల్లకొండ భాస్కర్ ను ఎంపిక చేశారు ఈ సందర్భంగా భగవాన్ రెడ్డి మాట్లాడుతూ నాంచారమ్మ జాతర విజయవంతం కోసం ఎరుకల కులస్తులందరూ సమిష్టి కృషితో నిర్వహించుకోవాలని కోరారు. . మంత్రి సీతక్క సహకారంతో జాతరకు భక్తుల సౌకర్యార్థం కావలసిన ఏర్పాట్లను చేస్తానని అన్నారు. జాతర చైర్మన్ భాస్కర్ మాట్లాడుతూ ఆదివాసుల సంప్రదాయాలకు అనుగుణంగా జాతరను నిర్వహిస్తామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పించేలా ఉత్సవ కమిటీ పని చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో రామానుజపురం గ్రా సర్పంచ్ అశోక్, మాజీ ఎంపీటీసీ బుర్ర సమ్మయ్య, ఉప సర్పంచ్ రావుల రవీందర్,ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేటి రాజు, జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి, జిల్లా కోశాధికారి పాలకుర్తి సురేష్, భూపాల పల్లి జిల్లా అధ్యక్షుడు సుభాష్,, తెలంగాణ ఆదివాసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు అంగడి ప్రశాంత్ , మహిళా నాయకురాలు రజిత తదితరులు ఉన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::

మండలంలోని లక్ష్మీ ్మదేవిపేట గ్రామంలో 1.80 కోట్ల రూపాయల సీసీ రోడ్ల పనులను గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ గురువారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,, మంత్రిసీతక్క చొరవతో ఇప్పటివరకు గ్రామ అభివృద్ధిలో భాగంగా 4 కోట్ల రూపాయల పనులు జరుగగా మళ్లీ 1.80 కోట్లతో మంజూరు చేయించిన మంత్రి సీతక్క కు మా లక్షి ్మదేవిపేట గ్రామ ప్రజల తరపున కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, కొండ తిరుపతి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి ఇండ్లు కూల్చివేత అన్యాయం

## సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

గోవిందరావుపేట: ప్రభాతవార్త



పసర చౌరస్తా 163 వ జాతీయ రహదారి 20 ఫీట్ల దూరంలో ఉన్న మెద్దులగూడెం రోడ్డుప్రధాన కూడలి ఆనుకొని ఉన్న ఇల్లు అర్ధరాత్రి సుమారుగా గురువారం ఒంటిగంట సమయంలో ఆర్. అండ్. బి. అధికారులు జిల్లా పంచాయతీ అధికారులు, ఒత్తిడి మేరకు దౌర్జన్యంగా ఇల్లు కూల్చి వేయడం అన్యాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు. పసర సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చిట్టిబాబు,మల్లారెడ్డి మాట్లాడుతూ, గ్రామపంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి మెద్దులగూడెం రోడ్డుకు చౌరస్తా దగ్గరలో గల ఇంటిని (580 )నందు గత 60 సంవత్సరాలుగా అమీన్ బీ అనే ముస్లిం మహిళ నివాసం ఉంటు ఆ ఇంటిలో ముగ్గురు చిరు వ్యాపారులు జీవనోపాధి పొందేవారని తెలిపారు.అట్టి ఇంటిని అర్ధరాత్రి అధికారులు అక్రమంగా కూల్చివేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. కూల్చివేత ద్వారా ముగ్గురు జీవనోపాధి కోల్పోయారని తెలిపారు.కుటుంబాలు వీధిన పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. దుకాణంలో ఉన్న సామాగ్రిని ధ్వంసం చేశారని గోల్డ్ షాప్ లో ఉన్న 10 తులాల వెండి ఐదు గ్రాముల బంగారు కమ్మలు పోయాయని తెలిపారు.ఒక వికలాంగురాలు కుట్టు మిషన్ బట్టలు పనికిరాకుండా పోయాయని తెలిపారు,అరటి పండ్ల వ్యాపారి పండ్లు రోడ్లపై పడవేశారని వారి జీవన భృతిని నాశనం చేశారని అన్నారు.జీవనోపాధి దెబ్బతీశారని ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అడ్డుకున్న చిరు వ్యాపారులను భయభ్రాంతులకు గురి చేశారని జెసిబి తో చిరు వ్యాపారుల మీదికి తీసుకువచ్చి హత్యాయత్నం చేశారని అన్నారు.ప్రజలకు అండగా ఉండాల్సిన అధికారులే కొద్దిమంది స్వార్ధపరుల ప్రయోజనాల కోసం ఇలా వ్యయరించడం సబబు కాదని అన్నారు.జీవించే హక్కు ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఉందని తెలిపారు. చిరు వ్యాపారుల జీవనోపాధి దెబ్బతీసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు వెడల్పు పేరుతో ఇండ్లను కూల్చివేయడం అభివృద్ధి పేరుతో పేదలను రోడ్డు మీదకి నెట్టడం వారి అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు. కేవలం ఒక షాప్ యజమాని కోసం అధికార యంత్రాంగం లాలూచీపడి ఈ తతంగం నడిపిందని విమర్శించారు. కొంతమంది మధ్యదలారీలను ఏర్పాటు చేసుకొని జిల్లా అధికారులు కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చి వారిని బలి చేశారని తెలిపారు.అధికారులు ఈ విషయంలో అత్యుత్సాహం ప్రదర్శించారని తెలిపారు.కోర్టు ఆర్డర్ చదివారా అని ప్రశ్నించారు.కోర్టు ఆర్డర్లో ఏముందో బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. కోర్టు ఆర్డర్ ఇచ్చిన తర్వాత సదరు నివాసితులకు మూడు నోటీసులు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. అందులో ఉంటున్న వారికి పునరావాసం కల్పించిన తర్వాత మాత్రమే డిస్మెంటల్ చేయాల్సి ఉన్న ఎందుకు ఆవేశపడి అధికార యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన ప్రశ్నించారు.ఈ నిర్ణయం వెనక అంతర్గత ఉద్దేశం ఏమిటని వారు అన్నారు.ఈ ప్రాంతంలో నిరుపేదలు ఎన్నో సంవత్సరాలు నుండి రోడ్డు పరిసర ప్రాంతాల్లో చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నారని ఈ వ్యవహారంతో వారందరూ భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు.ఇప్పటికైనా అధికార యంత్రాంగం నష్టపోయిన వారికి ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని వారికి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.వికలాంగురాలకి కుట్టు మిషన్ అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బాధితులు సంగారబోయిన సారయ్య, తిప్పర్తి బ్రహ్మం, పూజారి రమాదేవి, యానాల సీతారాం పాల్గొన్నారు.



# ఏటూరునాగారం వార్త

# వెంకటాపురంలో నేడు 'ప్రజా దర్బార్'.

## హాజరుకానున్న మంత్రి సీతక్క.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.



ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో నేటి మధ్యాహ్నం 3 గంటలకు 'ప్రజా దర్బార్' కార్యక్రమంనిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. తెలిపారు.రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరగనుంది.వెంకటాపురం,వాజేడు, మంగపేట, కన్నాయిగూడెం, ఏటూరునాగారం మండలాలకు చెందిన ప్రజలు తమ సమస్యలు, ప్రభుత్వ పథకాలపై విన్నపాలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని కలెక్టర్ తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ అర్జీలు సమర్పించాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ, ఆర్డీఓతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు, ఐటిడిఏ అధికారులు, సంబంధిత మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు తప్పనిసరిగా హాజరుకావాలని పేర్కొన్నారు.

# బీజేపీలో చేరిన భూపాల్‌నగర్‌లో యువత

మల్లంపల్లి, ప్రభాతవార్త:

ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలోని భూపాల్‌నగర్ గ్రామంలో గురువారం భారతీయ జనతా పార్టీ బలోపేతానికి దోహదపడే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు బైకాని మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాగుల శ్రీకాంత్, గుంటుక సురేష్, కాడబోయిన ప్రవీణ్, సాపుకుల సురేష్, కోరే అశోక్, గుండా కళ్యాణ్, సాపుకుల కుమార్, దాసరి శ్రీకాంత్, కొలుపుల శ్రీకాంత్, గొర్రె రంజిత్, ఇనుకొండ మల్లారెడ్డి, శోభనబోయిన చందు, గొర్రె సంతోష్, రాగుల పోషాలు తదితర సుమారు 15 మంది యువతకు పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయని తెలిపారు. దేశ అభివృద్ధి, యువత భవిష్యత్తు, సామాన్య ప్రజల సంక్షేమం దృష్ట్యా బీజేపీనే నిజమైన ప్రత్యామ్నాయం అని ఆయన పేర్కొన్నారు. మండల అధ్యక్షులు బైకాని మహేందర్ యాదవ్ మాట్లాడుతూ భూపాల్‌నగర్ గ్రామంలో బీజేపీ రోజురోజుకీ బలపడుతోందని, రాబోయే రోజుల్లో మరింత పెద్ద ఎత్తున యువత పార్టీకి చేరనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, యువతకు అవకాశాల కల్పనలో బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్య జవహర్ లాల్, జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు దండిగా వెంకన్న, బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రటరీ కత్తి హరీష్ గౌడ్, సీనియర్ నాయకులు దొంతి రెడ్డి రవి రెడ్డి, గొట్టిముక్కుల నరేష్ శర్మ, బూత్ అధ్యక్షులు గోవిందు మహేందర్, పోలోజు చంద్రచారి తదితరులు పాల్గొన్నారు.



# హన్మకొండ వార్త

## పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి

**, షాదీ ముబారక్ఏప్రిల్ 09(ప్రభాతవార్త)**

కాజీపేట మండల్ కాజీపేట మండలం పరిధిలోనిమ్మాగార్డెన్స్ నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44,45, 46,64 డివిజనులకు చెందిన 80 మంది కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.80,09,280 (ఎనభై లక్షల 9 వేల 280 రూపాయలు) విలువైన చెక్కులను, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా 18 మందికి రూ.4,30,000 (నాలుగు లక్షల 30 వేల రూపాయలు) విలువైన చెక్కులను,వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి,కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా ముఖ్యమంత్రి సహాయనిధి నిధులు అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే,నాగరాజు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స



పొందుతున్న నిరుపేదలకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం ఆపన్న హస్తం అందిస్తోందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయంలో ఎవరికీ ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని పార్టీ నాయకులను హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలను పూర్తిగా పారదర్శకంగా అందజేస్తామని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ టీచర్లలకు నూతన స్మార్ట్ ఫోన్ల పంపిణీ

**.ఏప్రిల్ 09(ప్రభాతవార్త)కాజీపేట్**

మండల్ ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అత్యంత కీలక పాత్ర అంగన్వాడీలదే,పోషణ్ ట్రాకర్ యాప్ ద్వారా పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ సులభతరం,పిల్లలను స్వంత బిడ్డలుగా చూసుకోవాలి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి,అంగన్వాడీ టీచర్లకు 146 మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎంపీ కావ్య, చైర్మన్ ఇనుగాల,ఎమ్మెల్యే,నాగరాజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగంగా హన్మకొండ జిల్లా కాజీపేట మండలం పరిధిలోని మడికొండ లోనిఖిమాఖిగార్డెన్స్ నందు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని హన్మకొండ జిల్లా హసన్పర్తి, కాజీపేట, ఐనవోలు మండలాలకు చెందిన 146 మంది అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను వరంగల్ ఎంపీ,కడియం.కావ్య, కుడా చైర్మన్ ఇనుగాల.వెంకట్రామిరెడ్డి తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి,కేఆర్.నాగరాజు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు



ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ సంక్షేమకార్యక్రమాలను ప్రజలకు చేరవేసే ముఖ్యమైన బాధ్యత అంగన్వాడీ సిబ్బందిదేనని, వారి సేవలను ప్రభుత్వం గుర్తిస్తూ అవసరమైన సదుపాయాలను కల్పిస్తున్నదని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. పిల్లల ఆరోగ్యం, పోషకాహారం,మహిళల సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరవేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా సీడీపీఓ స్వరూప రాణి, సూపర్వైజర్లు, అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత నీటి సమస్యకు తక్షణ పరిష్కారం

**ఏప్రిల్ 09(ప్రభాతవార్త)కాజీపేట్**

మండల్ వర్ధన్నపేట నియోజకవర్గంలోని కాజీపేట మండల పరిధిలోని మడికొండ, రాంపూర్ డంపింగ్ యార్డు సమీపంలో ఉన్న వాగు ద్వారా కలుషిత నీరు మడికొండ



చెరువులోకి చేరుతున్న సమస్యను మడికొండ ముదిరాజ్ సంఘ సభ్యులు,వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి, కె.ఆర్. నాగరాజు దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే,నాగరాజు డంపింగ్ యార్డు సిబ్బంది,టాటా హిటాక్సీ మిషన్ సహాయంతో చెరువులోకి వస్తున్న కలుషిత నీటిని నిలువరించేందుకు ప్రత్యామ్నాయ ఈ చర్యతో మడికొండ చెరువు నీటి కాలుష్యం నివారించబడుతుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మడికొండ ముదిరాజ్ సోదరులు ఎమ్మెల్యే నాగరాజు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దువ్వ శ్రీకాంత్, దువ్వ నవీన్, చిన్న కుమార్, విజయ్, కొమురయ్య, కుక్కల దేవరాజ్, శ్రీకాంత్, నర్ర దుర్గయ్యతో పాటు ముదిరాజ్ సంఘ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యం

**పరకాల ఏప్రిల్ 9 (ప్రభాతవార్త )**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందని 19వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని 19 వ వార్డులో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం మందులు పంపిణీ చేశారు.అనంతరం కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ పథకం ఐదు లక్షల నుండి పది లక్షల వరకు పెంచింది అన్నారుకృషి చేస్తుందని, అందులో భాగంగానే ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ స్వాతి, డాక్టర్ వంశీ రెడ్డి, డాక్టర్ జ్యోతి, రాజకుమార్, ఏఎన్ఎం ఎస్ రజిత, భాగ్యలక్ష్మి కల్పన భాగ్యలక్ష్మి ఆశ వర్కర్లు సౌందర్య, సుభద్ర, అంగన్వాడీ టీచర్లు విజయ, మల్లికాంబ, దుప్పటి రాజేష్, ఎండి షఫీ, వెల్తురు చిన్ని, నజీర్, రాహుల్, సురేష్, సాయి, సన్నీ తదితరులు పాల్గొన్నారు

## సిసి రోడ్డు సైడ్ బర్మ్ లు కబ్జా !

**అడ్డాలు చేసి అద్దెలకు**

**సిఎస్ఐ రోడ్డు ఇరుకు అంబులెన్స్ కు దారి కరువు !**

**( పరకాల ప్రభాత వార్త )**

అది నాలుగు రోడ్ల కూడలి. దానిని పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ అంటారు. ఐ సెంటర్ నుంచి తూర్పు వైపు రహదారిలో భూపాలపల్లి, హన్మకొండ బస్సులు వెళ్తుంటాయి. అలాగే పడమర వైపు రహదారిలో హుజురాబాద్, కరీంనగర్ వాహనాలు, బస్సులు వెళ్తాయి. దక్షిణం వైపు రూటులో అంబాల, హన్మకొండ వాహనాలు, బస్సులు నడుస్తుంటాయి. ఈ కూడలి నుంచే పరకాల సిఎస్ఐ సిసి రోడ్డు పట్టణానికి ప్రధాన రహదారిగా మారింది. ఈ రోడ్డులోనే పరకాల సర్కారు దవాఖాన ఉంటుంది. అయితే ఈ ప్రధాన రహదారిలో సిసి రోడ్డు వేసిన కాంట్రాక్టర్ సైడు బర్మ్ ల్లో ఇరువైపులా మట్టి మొరం పోయాల్సి ఉండగా వేయలేదు. కాగా ముఖ్య వ్యాపార కేంద్రాలకు రహదారి నిత్యం రద్దీగా నెలకొంటుంది. ఆ రహదారిలో వ్యాపారదారులు సిసి రోడ్డు నుంచి తమ దుకాణాల ముందు సిమెంట్ తో గచ్చు చేసుకుని వాటిని అడ్డాలుగా మార్చి అద్దెలకు ఇచ్చుకుంటున్నారు. దాంతో సిఎస్ఐ రోడ్డు ఇరుకుగా మారిపోయింది. ఒక్క వాహనం ఆగితే వెనుక వైపు వంద దాకా వివిధ రకాల వాహనాలు నిలిచిపోతాయి. అలాంటి సందర్భంలో అంబులెన్స్ లు వస్తే వాటికి దారి కరువై పోతుంటుంది. ఇంత



తతంగం కొనసాగుతున్నా ఆ సెంటర్ లోని రహదారి మీద ఏ అధికారులు చొరవ చూపడం లేదు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. సిఎస్ఐ రహదారిలో చౌరస్తా సెంటర్ నుంచి మొదలుకుని సైడ్ బర్మ్ ల మీద చిరువ్యాపార కొట్లే ఉంటాయి. వాటికి ఒక అడ్డాకు రూ. వేలలోనే అద్దె చెల్లించాల్సి ఉంటుంది. ఈ అడ్డాల అద్దెల వల్ల సిఎస్ఐ రోడ్డు ఇరుకుగా మారిపోయి సంవత్సరాలు అవుతున్న నివారణ చర్యలు శూన్యమని అంటున్నారు. ఈ సెంటర్ లోనే డ్రైనేజీలు మూసివేసి అడ్డాలు చేసుకోగా కొందరు ఆక్రమించే ప్రయత్నాలకు పూనుకున్నారు. కాగా పురపాలక సంఘం, పోలీసులు సిఎస్ఐ రూటులో ప్రత్యేక దృష్టి సారించి నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతయినా ఉందని స్థానికులు కోరుతున్నారు. ముందు సైడు బర్మ్ లను, డ్రైనేజీలను ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. అలాంటి చర్యలు చేపడితే సమస్య సగం దాకా పరిష్కారం అవుతుందని ప్రజలు చెబుతున్నారు.

## హనుమకొండ జిల్లాను వరంగల్ జిల్లాలో కలిపి అభివృద్ధి చేయండి

**పౌర సంఘాల బాధ్యులు, మేధావులు, నాయకుల డిమాండ్**

**ఏప్రిల్ 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:హనుమకొండ జిల్లాను వరంగల్ జిల్లాలో విలీనం చేసి ఈ మహా నగరాన్ని రెండవ అతిపెద్ద నగరంగా తీర్చిదిద్దాలని పౌర సంఘాలు, మేధావులు, నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని హనుమకొండ ప్రెస్ క్లబ్ లో పౌర సంఘాలు మేధావులు నాయకులు నిర్వహించిన సదస్సుకు విశ్రాంత ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అధ్యక్షత వహిస్తూ మహనగర అభివృద్ధిని నిర్లక్ష్యం చేయకూడదు అన్నారు. వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధిస్తే రాష్ట్ర రాజధానితో పాటు ఉమ్మడి జిల్లాల కేంద్రాలు అభివృద్ధి చోదక కేంద్రాలుగా ఎదుగుతాయని ఆశించిన రాష్ట్ర ప్రజలకు తీవ్ర నిరాశే మిగిలిందని గత 40 సంవత్సరాల నుండి తెలంగాణ అభివృద్ధి అంటే కేవలం హైదరాబాదు నగరం అభివృద్ధిగానే కొనసాగుతున్నదని, అన్ని జిల్లాలతో కలిసి మూడు కోట్ల ఆరవై లక్షల ప్రజల అభివృద్ధి కావాలని కోరారు. ముఖ్యంగా హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద నగరంగా ఎదుగుతున్న వరంగల్ నగరాన్ని ముక్కలు చేసి, నగరం భూములను పార్కులను కబ్జా చేసి, జైలును కూలగొట్టి భూములు మహారాష్ట్ర బ్యాంకుకు తాకట్టు పెట్టి నగరం అభివృద్ధిని విచ్ఛిన్నం చేశారని, ప్రస్తుత ప్రభుత్వం కూడా రెండు జిల్లాలను కలపడం లోను, వరంగల్ మహానగర పునర్నిర్మాణం చేయడంలో తత్సారం చేస్తుందని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని కొత్త జిల్లాలు రాష్ట్ర అనేక జిల్లాల కంటే వెనుకబడి ఉన్నాయని ముఖ్యంగా హనుమకొండ జిల్లా దయనీయంగా చివరగా 33 వ స్థానంలో ఉన్నదని ఫోరం ఫర్ బెటర్ వరంగల్ చైర్మన్ కొందూరు సుధాకర్ ప్రభుత్వ గణాంకాలతో వివరించారు. వరంగల్ మాజీ మేయర్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ టి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యమ ఫలితంగా ఈ రెండు జిల్లాలను వరంగల్ జిల్లాగా ప్రకటించడానికి సిద్ధపడ్డ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనను ఆక్షేపిస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం చేసిన ప్రకటన అడ్డు పుల్లగా మారిందని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఇతర



జిల్లాల ప్రజల మనోభావాలను గౌరవిస్తూనే 1400 సంవత్సరాల చారిత్రిక నేపథ్యం గల వరంగల్ నగర ప్రజల ఆకాంక్షను ఇంకెంతో కాలం నిర్లక్ష్యం చేయకూడదన్నారు. వరంగల్ ఈస్ట్ చుట్టూ ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు, అభివృద్ధికి అవసరమైన జంక్షన్ లను నిర్మాణం చేసి మౌలిక వసతులతో పారిశ్రామిక అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు వెంకటరాజ్యం మాట్లాడుతూ కేవలం పాలకుల కాంట్రాక్టు వ్యాపారాల కొరకే నగరాన్ని విభజించారని నగర ప్రజలు ఎన్నడూ కోరలేదన్నారు. ప్రొఫెసర్ వి రవీందర్, టి శ్రీనివాస్, డాక్టర్ విజయలక్ష్మి, వి బాబురావు, ప్రముఖ అడ్వకేట్ చిల్లా రాజేంద్రప్రసాద్, జిలకర శ్రీనివాస్, సోమ రామమూర్తి, సాయిని నరేందర్, సంఘానీ మల్లేశ్వర్, డా. వీరస్వామి, రాయపురవు సాంబయ్య, సోమిడి శ్రీనివాస్, వనజా పటేల్, సిరిపురం అరుణ, మాదిరెడ్డి మల్లారెడ్డి, దార బోయిన సతీష్, డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక వారోత్సవాలతో రోడ్డు భద్రతపై కార్యక్రమాలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ క్రైం ఎప్రిల్ 9 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 13 నుండి 18 వరకు వారాంతపు రోడ్డు భద్రత కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. గురువారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు, పోలీస్ డిజిపి శివధర్ రెడ్డి ఏర్పాటు చేసిన వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు గ్రామస్థాయిలో రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు చేసి, సభ్యులతో ప్రమాణం చేయించడం జరుగుతుందని, రెండవ రోజు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాల వద్ద ట్రాఫిక్ నిబంధనలు పాటించేందుకు ప్రజలతో ప్రమాణం చేయించడం ప్రమాదాలకు గురయ్యే కూడళ్లను గుర్తించడంతో పాటు తగు చర్యలు తీసుకోబడుతాయి, మూడవ రోజు బాలల రోడ్డు భద్రత దినోత్సవంగా నిర్వహించి, విద్యార్థులకు రోడ్డు దాటే విధానం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించబడుతుందని, నాలుగవ రోజు సోషల్ మీడియా ద్వారా అధికారులు, ప్రజలు రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు, ఐదవ రోజు గోల్డెన్ అవర్ స్పందనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి, ప్రమాదాల సమయంలో ప్రాణాలను రక్షి ంచే విధానాలపై అవగాహన, ఆరవ రోజు జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డేగా నిర్వహించి, ట్రాఫిక్ ఉల్లంఘనలకు జరిమానాలు విధించకుండా కౌన్సిలింగ్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహించ నున్నట్లు అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో డీసీపీలు కవిత, అంకిత్ కుమార్, అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు సత్యనారాయణ, జాన్ నర్సింహులు, ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, సుజాత, శ్రీనివాస్, రమేష్ లు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన తోనే నివారణ సాధ్యం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ సిటి ఏప్రిల్9 ప్రభాతవార్త**



ఎయిడ్స్ పై అవగాహన తోనే నివారణ సాధ్యమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు .ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా ఎయిడ్స్ పై అవగాహన, నివారణ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు.కాకతీయ మెడికల్ కళాశాల(కెఎమ్సి) నుండి ఎంజీఎం ఆసుపత్రి కూడలి వరకు నిర్వహించిన రెడ్ రన్ వాకథాన్ ర్యాలీ ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఎంజీఎం కూడలి వద్ద కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ పై సమాజంలో సరైన అవగాహన కల్పించడం అవసరమని పేర్కొన్నారు.అసురక్షి త లైంగిక సంబంధాలు, సంక్రమిత రక్త మార్పిడి, కలుషిత సూదులు/సిరంజీల వినియోగం ద్వారా ఈ వ్యాధి వ్యాపించే అవకాశం ఉన్నందున హెచ్ ఐ వి పరీక్షల ద్వారా ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందవచ్చని తెలిపారు.వరంగల్ జిల్లాలో నర్సంపేట,వర్ధన్నపేట, ఎంజీఎం,సీకేఎం ప్రభుత్వ దవాఖానల్లో ఉచితంగా ఎయిడ్స్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుమానం ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎయిడ్స్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ప్రతి గర్భిణీ స్త్రీకి కూడా ఎయిడ్స్ పరీక్షల తో నివారణ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే ఏఆర్టీ కేంద్రాల ద్వారా వారికి ఉచిత చికిత్సలు అందిస్తున్నారని తెలిపారు.హెచ్ ఐవి బాధితుల పట్ల వివక్ష చూపకూడదని పేర్కొన్నారు.యువతలో అవగాహన కోసం పాఠశాలలు, కళాశాలలు, పల్లెల్లో,పట్టణాల్లో ఎయిడ్స్ నివారణ పై కళా జాతులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ కార్యక్రమాలలో పాల్గొని,వ్యాధి గురించి సరైన సమాచారం తెలుసుకోవాలని డిఎం హెచ్ ఓ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వైద్య గణేష్, సంధ్యారాణి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, జిల్లా అధికారులు, ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య విద్యార్థులు,నర్సింగ్ విద్యార్థులు, ఆరోగ్య శాఖ సిబ్బంది,ఎన్జీఓలు తదితరులు పాల్గొన్నారు.

## కూతురు వివాహానికి మంత్రి సీతక్కను ఆహ్వానించిన గోపాల్

**బయ్యారం,ఏప్రిల్9,ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రంలోని రాజరాజేశ్వరి హెచ్.పి గ్యాస్ ఏజెన్సీ యాజమాని బావ్‌సింగ్ గోపాల్ తన కుమార్తె జాన్సీ వివాహానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కను కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పెళ్లి పత్రికను మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా సీతక్కను వివాహానికి హాజరు కావాలని కోరారు. ఆహ్వానాన్ని స్వీకరించిన మంత్రి ఆత్మీయంగా పలుకరించారు. ఈ నెల 11న ఉదయం 11గంటలకు వేణిగళ్ల ప్రజావేధికలో వివాహం జరుగుతుందని మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, వెంకటపతి, రామచంద్రపురం సర్పంచ్ వనిత తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సరుకులకు జెండా పాటను అమలు చేయాలి

### ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్

### ఎనుమాముల మార్కెట్ ను సందర్శించిన ఏఐకేఎఫ్ బృందం

**వరంగల్ సిటి ఏప్రిల్9 ప్రభాతవార్త**



మార్కెట్లో రైతులు సరుకులను అమ్మే సందర్భంలో నిర్ణయించే జెండా పాటను సరుకులన్నింటికి అమలు చేసి దోపిడిని నివారించాలని ఎఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దరపు రమేష్ అన్నారు. మిర్చికి క్వింటాకు 25వేల రూపాయల కనీస మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గురువారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రతినిధి బృందం వరంగల్ ఏనుమాముల మార్కెట్ ను సందర్శించి పంటల క్రయవిక్రయాలను,రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అడిషనల్ డైరెక్టర్ శ్రీ లక్ష్మణుడు,డి ఎం ఓ సురేఖ,మార్కెట్ కార్యదర్శి మల్లేశం లకు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తే మార్కెట్లో సరైన ధర రాక తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల తీసుకువచ్చే మిర్చి పంటకు జెండా పాట తో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.దానితో పాటు మిర్చికి కనీస మద్దతు ధర కింటాకు 25 వేల రూపాయలు ప్రకటించాలని కోరారు. మార్కెట్లో రైతుల పంటలను తక్కువ ధరకు కొనుగోలు చేసి నష్టపరిచి మోసం చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ ఏఐసిటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర రామస్వామి సుంచు జగదీశ్వర్ రైతు సంఘం నాయకులు మంద రవి కర్ర రాజిరెడ్డి ఐతం నాగేష్ మొగిలి శ్రీనివాస రావు పరిమళ గోవర్ధన్ రాజు సోమిడి రవి పేర బోయిన ఐలోని నరసయ్య ప్రభాకర్ లతోపాటు రైతులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## గంజాయి విక్రయ సమాచారం ఇస్తే 5వేల బహుమతి

### -ఎస్పీ శబరీష్

**మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్9,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ యువత ఆరోగ్యం, భద్రత, భవిష్యత్తును కాపాడటానికి గంజాయి వినియోగం, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడానికి కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ దుర్వినియోగం తీవ్రమైన సామాజిక సమస్య అని ఇది నిశబ్ధంగా యువత జీవితాలను నాశనం చేస్తూ కుటుంబాలను బలహీనపరుస్తుందని వ్యక్తులను నేరాల వైపు నడిపిస్తుందన్నారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలను గంజాయి వినియోగదారులు సరఫరా చేసే వ్యక్తుల గురించి విశ్వసనీయ సమాచారం అందించాలన్నారు. సమాచారాన్ని అందించిన వారికి రూ.5వేల బహుమతి ఇవ్వడం జరుగుతుందని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. సమాచారాన్ని 8712656999 మొబైల్ నెంబర్ ద్వారా అందించవచ్చని ఎస్పీ తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పి శబరీష్‌తో కలిసి కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై గుర్తించిన బ్లాక్‌స్పాట్, ప్రమాదం జరిగే ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ రోడ్లపై ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు సంబందిత పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి చేపట్టాల్సిన చరనయలపై కమిటీకి ప్రతినిదులు సిఫారసు చేయాలని సూచించారు. ఎస్పి శబరీష్ రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పొ, అనిల్‌కుమార్, అధనపు ఎస్పి తిరుపతిరావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లంబాడీల హక్కుల కోసం నేతలతో కీలకబేటి

**మరిపెడ,ఏప్రిల్9,ప్రభాతవార్త:**



మాకుల క్షేత్రంలోని భావసంగ్ బావా మ్యారామ గుడి పరిధిలో లంబాడీ సమాజ అస్తిత్వాన్ని విస్మరిసునతన్న అంశంపై లంబాడీల ఐక్యవేధిక ప్రతినిధులు భూమి దాతలను కలసి ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాలోతు నెహ్రూనాయక్ సహకారంతో మాజీ ఎంపి రామ సహాయం సురేందర్ రెడ్డిని కలసి వివరించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాకుల క్షేత్ర చరిత్రను గుర్తుచేశారు. వచ్చే భక్తుల్లో ఎక్కువ మంది లంబాడీలు ఉండడం, భావసంగ్ బావా పేరు మీద దర్శనం చేసుకోవడం, మ్యారామ భవానికి మొక్కులు సమర్పించడం వంటి సాంప్రదాయాలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో దారావత్ రమేష్‌నాయక్, ఇస్లావత్ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఎయిడ్స్ నివారణ సాధ్యం

### - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ

**జనగామ టౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

ఎయిడ్స్‌పై సమాజంలో సరైన అవగాహన ఉన్నప్పుడే ఆ మహమ్మారి నివారణ సాధ్యమవుతుందని జిల్లాకలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో రెడ్





రన్, వాకథాన్, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ సందీప్‌కుమార్ హాజరై స్థానిక బస్టాండ్ చౌరస్తావద్ద నుంచి నిర్వహించే ర్యాలీని జెండాఊపి ప్రారంభించారు. ర్యాలీ బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు కొనసాగగా ర్యాలీలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులు కళాజాత పాటలద్వారా ఎయిడ్స్ నివారణపై ప్రజలకు చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ ఒక నివారించలేని వ్యాధి అయినప్పటికీ ముందస్తు జాగ్రత్తలతో దీనిని పూర్తిగా అరికట్టవచ్చని తెలిపారు. అసురక్షిత లైంగిక సంబంధాలు, కలుషిత రక్తమార్పిడి, వాడిన సిరంజీల ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుందని వివరించారు.

**- చికిత్స - సదుపాయాలు..:**

జిల్లాలో ఇప్పటివరకు 2,040ఎయిడ్స్ కేసులు నమోదు కాగా, ప్రస్తుతం 1,342మంది బాధితులు జనగామ జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ ఆసుపత్రిలోని ఏఆర్టీ కేంద్రంలో చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. జనగామ, స్టేషన్‌ఘనపూర్‌లలో ఐసీటీసీ కేంద్రాలను ఏర్పాటు చేశామని, బాధితులు భయపడకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా లభించే చికిత్సను పొందాలని సూచించారు.

**- గ్రామస్థాయిలో ప్రచారం..:**

పల్లెలు, పట్టణాల్లో కళాజాతలు, ప్రచార కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని వ్యాధి గురించి సరైన సమాచారం తెలుసుకోవాలని కోరారు. సమాజాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకోవడమే



మనందరి లక్ష్యం కావాలన్నారు. ర్యాలీలో వైద్యఅధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య నర్సింగ్ విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని చేతిలో ప్లకార్డులు పట్టుకొని "ఎయిడ్స్ నివారణ" నినాదాలతో ప్రజలకు సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ఎన్టీఈపీ ప్రోగ్రామ్ అధికారి డా.అశోక్, డా.కమల్ హసన్, డా.శ్రీతేజ, ఏఆర్టీ సెంటర్ వైద్యాధికారులు, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఎన్జీఓ ప్రతినిధులు, ట్రాన్స్‌జెండర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖైదీల ఆరోగ్యమే ప్రధానం

### - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ
### - సబ్‌జైలులో వైద్యశిబిరంను పర్యవేక్షించిన కలెక్టర్

**జనగామ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాలు జనగామ జిల్లాలో ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఈ వారోత్సవాల (ఏప్రిల్6 నుండి 12వరకు)



సందర్భంగా గురువారం జనగామ సబ్‌జైలులో ఖైదీలకోసం ప్రత్యేక వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ స్వయంగా సందర్శించి పర్యవేక్షించారు.

**- నాణ్యమైన వైద్య సేవలు అందాలి..:**

జైలులో ఉన్న ఖైదీల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ ఆదేశించారు. శిబిరంలో పాల్గొన్న 23మంది ఖైదీలకు క్షయ, హెచ్ఐవీ, హెపటైటిస్, కంటి పరీక్షలతోపాటు ఎక్స్‌రే, జనరల్ మెడిసిన్, చర్మ సంబంధిత సమస్యలపై వైద్యులు క్షుణ్ణంగా పరీక్షలు



నిర్వహించారు. వీరికి అవసరమైన నాణ్యమైన మందులు, వైద్యసేవలు సకాలంలో అందేలా చూడాలని మెడికల్ అధికారులకు సూచించారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు సంకోచించకుండా వైద్యులను సంప్రదించి, వారు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడాలని తెలిపారు. ప్రతీఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జ్వరం, దగ్గు, శ్వాసకోశ ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే జైలు వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.మల్లికార్జున రావు, డాక్టర్ అశోక్, డాక్టర్ కమలహాసన్, జైలుఅధికారులు, ఇతర వైద్యులు ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే పల్లా

**జనగామ రూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

రైతులు పండించిన ప్రతీగింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఐకేపీ కేంద్రాలను రైతులందరూ పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం జనగామ మండలంలోని పెంబర్తి, వడ్లకొండ, ఎర్రగొల్ల పహాడ్, అడవికేశవపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం సేకరణ కేంద్రాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన విధంగా సన్నవడ్లకు బోనస్ తప్పకుండా అందుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. ధాన్యం అమ్మకాల్లో రైతులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి



తీసుకురావాలని సూచించారు. అవసరమైతే జిల్లా కలెక్టర్, సివిల్ సప్లై డీఎంతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని హామీఇచ్చారు. ధాన్యం సేకరణలో మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠినచర్యలు తీసుకుంటామని, రైతులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ధాన్యం డబ్బులజమలో ఆలస్యం కాకుండా అధికారులతో చర్చించి, వీలైనంత త్వరగా రైతులఖాతాల్లో నగదు పడేలా



చూస్తానన్నారు. అదేవిధంగా గ్రామాల అభివృద్ధికి ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేయాలని, మహిళా సమాఖ్యలు మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని ప్రతి కొనుగోలు కేంద్రంపై తాము ప్రత్యేక దృష్టి సారిస్తామని, గత రెండున్నరేళ్లుగా రైతులసమస్యలను నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## జనగామ వార్త



# బస్సే అంబులెన్స్‌గా...
### - ప్రాణదాతగా మారిన ఆర్టీసీ డ్రైవర్..!





**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

ఆపదలో ఉన్నప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరిస్తే ఒక ప్రాణాన్ని కాపాడవచ్చని నిరూపించారు వరంగల్-1 డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ కిషన్‌రావు. ఫిట్స్‌తో కుప్పకూలిన ఓవృద్ధుడిని కాపాడేందుకు బస్సునే అంబులెన్స్‌గా మార్చి సకాలంలో ఆసుపత్రికిచేర్చి అందరి ప్రశంసలు అందుకున్నారు.

**- అసలు జరిగిందేంటీ..:**

జనగామ జిల్లా పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురానికి చెందిన పూలసుల ఉప్పలయ్య (66) గురువారం వరంగల్-1 డిపో బస్సులో పాలకుర్తి నుండి హన్మకొండకు ప్రయాణిస్తున్నారు. బస్సు స్టేషన్‌ఘన్‌పూర్ అండర్ బ్రిడ్జి సమీపానికి చేరుకోగానే ఉప్పలయ్యకు అకస్మాత్తుగా ఫిట్స్‌రావడంతో సీట్లోనే కుప్పకూలిపోయారు. ఇది గమనించిన తోటి ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు.

**- సమయస్ఫూర్తితో స్పందన...:**

విషయం తెలుసుకున్న డ్రైవర్ కిషన్ రావు ఏమాత్రం తడబడలేదు. వెంటనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయగా, అది అందుబాటులో లేదని తెలిసింది. క్షణం ఆలస్యం చేసినా ప్రాణానికే ముప్పు వాటిల్లుతుందని గ్రహించిన ఆయన, ఉన్నతాధికారుల అనుమతి కోసం వేచి చూడకుండా సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. ప్రయాణికుల సహకారంతో బస్సును నేరుగా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి మళ్లించారు. బస్సును ఆసుపత్రి ప్రాంగణంలోకి తీసుకెళ్లడంతో, వైద్యులు వెంటనే స్పందించి ఉప్పలయ్యకు అత్యవసర చికిత్స అందించారు. సకాలంలో ఆసుపత్రికి చేర్చడంవల్లే ఆయన ప్రాణాలు దక్కాయని వైద్యులు స్పష్టంచేశారు. డ్రైవర్ చూపిన మానవత్వాన్ని చూసి ఆసుపత్రి సిబ్బంది, ప్రయాణికులు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

**- ప్రశంసల వెల్లువ...:**

"ప్రయాణికుల భద్రతే మా బాధ్యత" అని చాటిచెప్పిన డ్రైవర్ కిషన్‌రావుపై సోషల్ మీడియాలో ప్రశంసలు కురుస్తున్నాయి. ఇలాంటి నిబద్ధత కలిగిన సిబ్బంది వల్లే ఆర్టీసీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని స్థానికులు కొనియాడారు.

# అశ్వరావుపల్లిలో సోలార్‌ప్లాంట్ స్థల పరిశీలన
### - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ

**రఘునాథపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలంలోని అశ్వారావుపల్లి గ్రామపరిధిలో ప్రతిపాదించిన సోలార్ పవర్‌ప్లాంట్ యూనిట్‌కు సంబంధించి స్థలాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లాంట్ ఏర్పాటుకు కేటాయించిన భూమిపరిస్థితిని సమీక్షించి సంబంధిత అధికారులకు పలుసూచనలు చేశారు. ప్లాంట్ ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాన్ని తక్షణమే శుభ్రపరిచి, చెత్తను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని స్పష్టంచేశారు. సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ ద్వారా పర్యావరణ హితమైన విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని, ప్రాంతీయ అభివృద్ధికి ఇదిఎంతో దోహదం చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ గోపీరాం, డీఆర్డీఏ వసంత, రెడ్కో అధికారులు, వెండర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది. పాల్గొన్నారు.

# స్త్రీ ఆరోగ్యంతోనే కుటుంబ సంక్షేమం



**నర్సంపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

ప్రతి కుటుంబంలో స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం సంక్షేమంగా ఉంటుందని స్థానిక అంగన్వాడీ టీచర్ నల్లా భారతి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శోభ అన్నారు. గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని నర్సంపేట 4 అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం సందర్భంగా తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబంలో అందరూ ఆనందంగా ఉంటారని, పిల్లలకు భర్తకు పౌష్టికాహారం అందించి తల్లి మాత్రం తన ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టడం లేదని దీనివల్ల అనేక రకాల వ్యాధులు స్త్రీలకు వస్తున్నాయని,పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భిణీగా నమోదైనప్పటినుండి అంగన్వాడీ కేంద్రంలో ఒక పూట భోజనము,200 గ్రాముల పాలు, గ్రుడ్డు అందజేస్తున్నామని, ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చి భోజనం చేసి పాలు త్రాగి వెళ్లాలని కోరారు. గర్భిణీ స్త్రీ డెలివరీ అయిన వెంటనే గంటలోపు వచ్చే ముర్రుపాలు పట్టాలని, ఆరు నెలల వరకు బిడ్డకు ఎలాంటి ఆహారం ఇవ్వరాదని, ఆరు నెలల నుండి అనుబంధ ఆహారం ఇవ్వాలని తెలిపారు.ఈ సమావేశంలో అంగనా టీచర్స్ నల్లభారతి, ఎండి గౌసియా, ఆయా సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, ఉపాధ్యాయురాలు పద్మ, తల్లులు మోనిక, ప్రవళిక, నాగ జ్యోతి,అనూష, సాజియా, జ్యోతి,మానస,దివ్య, రాధిక,వైష్ణవి, శ్రావణి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# తల్లి జ్ఞాపకార్థం మహిళలకు చీరల పంపిణి



**చెన్నారావుపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

తన తల్లి తొగరు విజయ గోవర్ధన్ రెడ్డిల జ్ఞాపకార్థం మండలంలోని జల్లి గ్రామానికి చెందిన చెన్నారావుపేట పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నరెడ్డి గురువారం మహిళలకు చీరల పంపిణీ చేపట్టారు. మండల కేంద్రంలో ఉచితంగా చీరలను పంపిణీ అనంతరం చెన్నారెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళలకు సముచిత గౌరవం లభించాలని, తన తల్లిపై ఉన్న గౌరవంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నిరుపేద మహిళలకు అండగా నిలవడమే అసలైన సేవా గుణమని ఆయన పేర్కొన్నారు. ఇందుకుగాను మహిళలు దాత చెన్నారెడ్డిని అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండలం మహిళా సమైక్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, కోశాధికారి గంగిడి కవిత, స్థానిక నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మక్కలను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం



**ఖానాపురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

మక్కలను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ పరిధిలో 70 వేల ఎకరాలకు పైగా రైతులు ఈ యాసంగిలో మక్కజొన్న సాగు చేయడం జరిగిందని, మొక్కజొన్న సాగు విస్తీర్ణం సంబంధించి వ్యవసాయ అధికారుల దగ్గర స్పష్టమైన లెక్కలు ఉన్నప్పటికీ మొక్కల దిగుబడికి అనుగుణంగా పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.పాకాల సరస్సులో గోదావరి నీళ్ల సరిపడా ఉన్నప్పటికీ రైతులకు సాగునీటిని అందించడంలో స్థానిక ఎమ్మెల్యే,అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు.అరకొరగా ముక్కలు కొనుగోలు. చేస్తున్నా ప్రభుత్వం ఒక్క మక్కజొన్నా రైతుకు కూడా డబ్బులు చెల్లించలేదన్నారు.ప్రభుత్వం మక్కల కేంద్రాలను సరిపడ ఏర్పాటు చేయడంలో మక్కలను కొనడంలో పూర్తిగా విఫలమైందన్నారు.మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం నామమాత్రంగా ప్రారంభించిందన్నారు. మక్కలకు బోనస్ ఇప్పుడు దాని ఊసే లేదన్నారు. కనీసం మక్కలు కొనే పరిస్థితి కరువు అయిందన్నారు.ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలేచి అన్ని గ్రామాల్లో మక్కల కొనుగోలు సెంటర్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.తక్షణమే కొనుగోలు కేంద్రాలను పెంచి ప్రభుత్వం మక్కలను కొనుగోలు చేయాలి లేని పక్షంలో రైతులకు మద్దతుగా నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నియోజకవర్గ కోఆర్డినేటర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీపీ,మాజీ జడ్పీటీసీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, సర్పంచులు క్లస్టర్ బాధ్యులు మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎంపిపిఎస్‌కు ప్రీ ప్రైమరి స్కూల్ పోస్టింగ్ ఇవ్వాలని ఎంఈవోకు వినతి



**దుగ్గొండి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపేట గ్రామ ఎంపిపిఎస్‌కి ప్రీ ప్రైమరి స్కూల్ పోస్టింగ్ ఇవ్వాలని గ్రామ సరసపంచ్ మోడెం శ్రీలత ఎంఈవోను కోరారు. ఈ సందర్భంగా గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులను చేర్పించుటకు మేము గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులతో మా పాఠశాలను కాపాడుకోవడం కోసం, పేద విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలోకి వారి పిల్లలను పంపించడం మూలంగా వారి కుటుంబాలు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తెలియజేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ విద్యార్థులను అడ్మిషన్స్ చేయడం జరుగుతున్నదని, ఇప్పటికే సుమారుగా 35 మంది విద్యార్థుల అడ్మిషన్ చేయడం జరిగిందన్నారు. కానీ ప్రస్తుతం మా పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నాడు. కావున మా పాఠశాలకు రెగ్యులర్ ఉపాధ్యాయులు 5 గురిని నియమించాలని,అలాగే ప్రీ ప్రైమరీ స్కూల్ పోస్టింగ్ కింద మరొక ఇద్దరు ఉపాధ్యాయులను పెట్టుకొనుటకు మా పాఠశాలకు జిల్లా విద్యాధికారుల ద్వారా అనుమతులు ఇప్పవల్సిందిగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కునూరు సతీష్ కుమార్, వివిధ పార్టీల నాయకులు మోడెమ్ మల్లేశం, భూమా అశోక్, రొట్టె రమేష్, బొనగానీ ఆగయ్య, దొనపాటి భరత్, ముద్దుల వినయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి సీతక్క



**నర్సంపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

బాధిత కుటుంబాలను కొత్తగూడ మండలానికి చెందిన పలువురు నర్సంపేటలో అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను మంత్రి సీతక్క గురువారం నర్సంపేటలోని వారి గృహాలకు పోయి పరామర్శించారు. రిటైర్డ్ టీచర్ వాసం కుమారస్వామి, అదేవిధంగా వట్టం ఉపేందర్, కుంజ శ్రీనులు అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఆమెతో పాటు కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిళి, నాయకులు బానోతు రూప్‌సింగ్, మల్లెల సాంబయ్య, రణదీర్‌లు ఉన్నారు.




## మంత్రి సీతక్కను కలిసిన బీఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షురాలు

**నర్సంపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**



మహిళ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖామాత్యులు ధనసరి సీతక్క నర్సంపేటకు వచ్చిన సందర్భంగా తెలంగాణ అంగన్ వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (బీఆర్‌టియు) రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి నేతృత్వంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్‌తో త్వరలో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో నర్సంపేట ప్రాజెక్టు సూపర్వైజర్ రమ, ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి బత్తిని శిరీష, అంగన్వాడీ టీచర్ జ్వలిత ఉన్నారు.

## సిపిఆర్‌పై అవగాహన సదస్సు



**చెన్నారావుపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

జయముఖి ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చెన్నారావుపేట గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా గురువారం శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ డాక్టర్ రమాకర శ్రీనివాస్ సౌజన్యంతో సి.పి.ఆర్ పై గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అకస్మాత్తుగా హృదయ స్తంభనకు గురైన వ్యక్తిని ప్రాథమిక చికిత్స ద్వారా ఎలా కాపాడవచ్చు అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సయ్యదా నిషాత్ ఫాతిమా మాట్లాడుతూ సి.పి.ఆర్ ప్రక్రియలో వచ్చిన నూతన మార్గదర్శకాల గురించి విద్యార్థులకు ప్రజలకు వివరించారు. హృదయ స్తంభన జరిగిన మొదటి కొన్ని నిమిషాలు అత్యంత కీలకమని, ఆ సమయంలో సరైన పద్ధతిలో సి.పి.ఆర్ అందించడం వల్ల ప్రాణాలు నిలబెట్టవచ్చని తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.అనూష మాట్లాడుతూ సి.పి.ఆర్ గురించి తెలుసుకోవడం ప్రతి వ్యక్తికి ముఖ్యమని పేర్కొన్నారు. ఒక వ్యక్తికి ఈ ప్రక్రియపై అవగాహన ఉంటే, కేవలం ఒక ప్రాణాన్ని మాత్రమే కాకుండా, ఆ వ్యక్తిపై ఆధారపడి ఉన్న ఒక పూర్తి కుటుంబాన్నే కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అభిచంద్ర, మధునిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు మొక్కను అందించిన వనప్రేమికుడు



**నెక్కొండ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

మంత్రి సీతక్కను వనప్రేమికుడు సమ్మయ్య మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గౌరవ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్కకి కలెక్టర్ స్నేహ శబరీష్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు గ్రీన్ ఇండియా చాలెంజ్ జాతీయ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య నూరు వరాల పూల మొక్కను మంత్రివర్యులు సీతక్కకి బహూకరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ కొరకు పాటుపడుతున్న సమ్మయ్య కృషిని అభినందించారు.

# ఆర్టిజన్ కార్మికులపై వివక్ష వద్దు

**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**

**కేటీపీపీ వద్ద హోరెత్తిన ఆర్టిజన్ల సమ్మె..**

**చర్చలకు పిలవాలని యాజమాన్యానికి డిమాండ్**

**ఒకే పని.. రెండు రూల్స్..**

**ఇదేం న్యాయం..?**

**ఆర్టిజన్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**కేటీపీపీ మెయిన్ గేట్ వద్ద ఏఐటీయూసీ ధర్నా**

గణపురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



విద్యుత్ సంస్థలలో రాత్రింబవళ్ళు శ్రమిస్తున్న ఆర్టిజన్ కార్మికుల పట్ల యాజమాన్యం అనుసరిస్తున్న వివక్షాపూరిత వైఖరిని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కొరిమి రాజ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. కేటీపీపీ మెయిన్ గేట్ వద్ద టీవీఏఈ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆయన సంఘీభావం ప్రకటించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థలలో రెగ్యులర్ కార్మికులతో సమానంగా బొగ్గు, బూడిదను పీలుస్తూ ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న ఆర్టిజన్లకు వేర్వేరు సర్వీస్ రూల్స్ ఉండటం అత్యంత అన్యాయమని అన్నారు. సమాన పనికి సమాన గుర్తింపు ఇవ్వాల్సింది పోయి, వారిని రెండో శ్రేణి కార్మికులుగా చూడటం యాజమాన్య అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. సమ్మె నోటీసు ఇచ్చిన నాయకత్వాన్ని చర్చలకు పిలిచి, సమస్యలను సామరస్యంగా పరిష్కరించాల్సింది పోయి మొండిగా వ్యవహరించడం సరికాదని ఆయన హితవు పలికారు. ఇప్పటికైనా విద్యుత్ సంస్థల యాజమాన్యం స్పందించి, ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గుర్రపెల్లి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి క్యాతరాజు సతీష్, నాయకులు సొతుకు ప్రవీణ్ మరియు టీవీఏఈ జేఏసీ నాయకులు, పెద్ద సంఖ్యలో ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## చిన్నారి హరిప్రీతిని ఆశీర్వదించిన సర్పంచ్ దంపతులు

**నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న కట్కూరి రాధికా శ్రీనివాస్**

గణపురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



గణపురం మండల కేంద్రంలో గురువారం జరిగిన ఓ వేడుక సందడిగా సాగింది. మండల కేంద్రానికి చెందిన ప్రముఖులు తడక సాంబయ్య గౌడ్ సమ్మక్క దంపతుల మనుమరాలు, అలాగే ముక్కెర హరీష్ గౌడ్ శృతి దంపతుల కుమార్తె హరిప్రీతి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధికా శ్రీనివాస్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు చిన్నారి హరిప్రీతికి నూతన వస్త్రాలను బహుకరించి, అక్షింతలు వేసి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దీవించారు. స్థానిక ప్రజాప్రతినిధులు వేడుకకు విచ్చేసి చిన్నారిని ఆశీర్వదించడంతో ఆ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా అదిజాంబవ యూత్ అసోసియేషన్

గణపురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలో మానవత్వం పరిమళించింది. స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన పెండ్యాల తిరుపతి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో, ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ క్రమంలో ఎర్రమ్మ గద్ద అదిజాంబవ యూత్ అసోసియేషన్ సభ్యులు గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి తమ ఉదారతను చాటుకున్నారు. తిరుపతి కుటుంబాన్ని పరామర్శించిన యువజన సంఘం సభ్యులు, వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా 25 కిలోల బియ్యం బస్తా మరియు 5 లీటర్ల వంట నూనె క్యాన్‌ను అందజేశారు. కష్టాల్లో ఉన్న తోటి కాలనీవాసి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సాయం చేసినట్లు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో యూత్ కమిటీ అధ్యక్షులు జన్నె పవన్ కళ్యాణ్, గౌరవ అధ్యక్షులు సామర్ల నాగరాజు, గౌరవ సలహాదారు మంద మహేష్ తో పాటు కమిటీ సభ్యులు కొయ్యల రమేష్, రేణుకుంట్ల ఆనంద వర్ధన్, మెరుగు శంకర్, చిలువేరు విద్యా సాగర్, కొయ్యల మురళి, పెండ్యాల శ్రీకాంత్, దుప్పటి అంజి, ఆలూరి విన్ను, ఇంజపెల్లి రిషి, కటుకూరి చింటు, సామర్ల సంపత్ తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

## తహసిల్దార్ ను కలిసిన సర్పంచ్ తౌటం లక్ష్మి

చిట్యాల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :



చిట్యాల తహసిల్దార్ వసంతరావు ను స్థానిక సర్పంచ్ తవుటమ్ లక్ష్మి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆమె వెంట వార్డు సభ్యుడు

## తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ దంపతులు

గణపురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

గణపురం మండల నూతన తహశీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అడ్లూరి రాజేశ్వరరావును గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధికశ్రీనివాస్ దంపతులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ దంపతులు తహశీల్దార్‌తో మాట్లాడుతూ.. గణపురం గ్రామ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నామని వివరించారు. మండల కేంద్రమైన గణపురం అభివృద్ధిలో రెవెన్యూ విభాగం తరపున తగిన సహాయ సహకారాలు అందించాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. దీనిపై తహశీల్దార్ రాజేశ్వరరావు సానుకూలంగా స్పందిస్తూ, నిబంధనల మేరకు గ్రామ అభివృద్ధికి మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాకతీయ థర్మల్‌లో బాయిలర్ ట్యూబ్ లీకేజీ

**500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయిన వైనం**

గణపురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం మొదటి దశలో బాయిలర్ ట్యూబ్ లీకేజీ కారణంగా 500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. ఈ సాంకేతిక లోపం వల్ల రోజుకు సుమారు రెండు కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోందని అధికారులు తెలిపారు. కేంద్రంలోని మొదటి యూనిట్‌లో జరిగిన ఈ లోపాన్ని గుర్తించిన వెంటనే అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టారు. బాయిలర్ వేడి తగ్గిన తర్వాత ట్యూబ్‌లను మార్చి, అన్ని సాంకేతిక పరీక్షలు పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తిని త్వరగా పునఃప్రారంభించనున్నారు. మరమ్మతులు 24 నుంచి 48 గంటల్లో పూర్తవుతాయని ఆశిస్తున్నాం అని కేటీపీపీ అధికా రులు తెలిపారు. రాష్ట్ర విద్యుత్ సరఫరాకు ప్రభావంఈ ఘటన వల్ల రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాకు తాత్కాలిక ప్రభావం పడే అవకా శం ఉంది. కేటీపీపీ మొత్తం 2,400 మెగావాట్ల సామర్థ్యం కలిగి ఉండగా, మొదటి దశలో 500 మెగావాట్లు నిలిచిపోవడం వల్ల రోజుకు రూ. 2 కోట్లకు పైగా ఆర్థిక నష్టం ఏర్పడుతోంది. ఇది తెలంగాణ విద్యుత్ సెక్టార్‌కు పెద్ద సవాలుగా మారింది. నేపథ్యం మరియు భవిష్యత్ చర్యలు కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ తెలంగాణలోని ప్రధాన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో ఒకటి. గతంలో కూడా ఇలాంటి సాంకేతిక సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ, ఈసారి త్వరిత చర్యలతో సమస్యను పరిష్కరించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. మరమ్మతుల తర్వాత యూనిట్ పూర్తి సామర్థ్యంతో పనిచేయాలని, భవిష్యత్తులో ఇలాంటి లోపాల ను నివారించేందుకు ఫీల్డ్ పరిశీలనలు పెంచుతామని హామీ ఇచ్చారు.

## మహనీయుల ఆలోచనా విధానాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

**ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ సుజాత**

గణపురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త




మహనీయుల ఆలోచనా విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ బి. సుజాత పిలుపు నిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతుల ముందస్తు వేడుకలను ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కోకన్వీనర్ బుర్ర స్వాతి అధ్యక్షతన నిర్వహించారు. ప్రస్తుత సమాజానికి మార్గదర్శకులు మహనీయులుఈ సందర్భంగా ప్రిన్సిపల్ గుజ్జుల లావణ్య, కోకన్వీనర్ బుర్ర స్వాతిలు మాట్లాడుతూ.. మహనీయులు ప్రస్తుత సమాజానికి మార్గదర్శకులని, వారి ఆలోచనలు సమాజంలో అజ్ఞాన చీకట్లను తొలగించేలా ఉన్నాయని చెప్పారు. విద్యా కేంద్రాల్లో మహాత్మ జ్యోతిబా పూలే, వారి సతీమణి సావిత్రిబాయి పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషిని స్మరించుకొని విద్యార్థులు గొప్ప ఆశయాలు సాధించుకోవాలని నాయకులు సూచించారు. ఈ దేశ శాస్త్రీయ, సైంటిఫిక్, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందేలా నవ సమాజ నిర్మాణంలో విద్యార్థులందరూ భాగస్వాములుగా మారాలంటూ విద్యను అభ్యసించాలని కోరారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ నాయకులు బందు రేవంత్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

**-కొత్తపేటలో సీసీ కెమెరాల ఏర్పాటు**

**-జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్**

**బయ్యారం,ఏప్రిల్9,ప్రభాతవార్త:**

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. గురువారం కొత్తపేట పంచాయతీలో సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొత్తపేట పంచాయతీలో ప్రధాన ఏరియాలలో 24సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం పట్ల సర్పంచ్ ప్రవీణ్‌నాయక్‌ను అభినందించారు. సీసీ కెమెరాలు అసాంఘిక శక్తులను, అరాచకాలను అరికట్టడంతో పాట చోరీలను అరికట్టవచ్చాన్నారు. ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానమని మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని శాంతిభద్రతల



పరిరక్షణలో తమవంతు భాగస్వామ్యాన్ని అందించాలన్నారు. కొత్తపేటను మత్తుపదార్థాల రహిత గ్రామంగా సర్పంచ్ తీర్చిదిద్దుతామని మాట ఇచ్చారని అందుకు పోలీస్‌శాఖ నుండి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం గురించి ఎస్పీ శబరీష్ కొత్తపేట గ్రామ ప్రజలకు రోడ్డుభద్రతపై ముఖ్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ద్విచక్రాల వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, పిలియన్ రైడర్ కూడా హెల్మెట్ పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనం నడుపరాదని సూచించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇంటి నుండి బయలుదేరిన ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని కుటుంబ సభ్యులకు హామి ఇవ్వాలనే భావనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రారంభమైన నాటి నుండి మరణాల రేటు 20శాతం తగ్గిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో స్పష్టమైన అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పోలీసులు ప్రజల భద్రత కోసం పనిచేస్తున్నారని, ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్, ఎస్సై తిరుపతి, కాంగ్రెస్ జిల్లాపార్టీ కార్యదర్శి మూల మధుకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ రావి వీరభద్రరావు, గార్ల ఎస్సై సాయికుమార్, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, వెంకటపతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తీర్ణతలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాదించిన మానుకోట మెడికల్ కళాశాల

**మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్9,ప్రభాతవార్త:**



ఉత్తీర్ణతలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాదించిన మహబూబాబాద్ మెడికల్ కళాశాల విద్యార్థులను, ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్‌నాయక్‌ను జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాదించి మానుకోటకు గర్వకారణంగా నిలిచారన్నారు. రాష్ట్రంలోని 35మెడికల్ కళాశాలలో మహబూబాబాద్ మెడికల్ కళాశాల అగ్రభాగాన నిలుబడం విద్యార్థుల పట్ల అద్యాపక బృందం చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. ప్రిన్సిపల్ కృషితో క్రమశిక్షణలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అద్యాపకులు, విద్యార్థులు ఆనందోత్సవాలతో విజయోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ సుధామోహన్, రాజునాయక్, రామరాజు, పోలగాని పద్మ, శ్యామ్ సుందర్, డాక్టర్ మోహన్, డాక్టర్ కరుణాకర్, మాలోతు రవీందర్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో మరామత్తులు చేయించిన సర్పంచ్

**గార్ల,ఏప్రిల్9,ప్రభాతవార్త:**

గార్ల మండలకేంద్రంలోని పుట్టకోట బజార్‌కు చెందిన ప్రైవేట్ మాజీ ఉపాధ్యాయుడు బండారు శ్రీనివాస్‌కు చెందిన ఇల్లు ఇటీవల కాలంలో గాలిదుమారం వలన ఒకవైపు వాలిపోయి ఇబ్బందులు పడుతున్న క్రమంలో కనీసం ఇల్లు కూడా సరిగా లేని విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని అనారోగ్యానికి గురైన శ్రీనును చూసి చలించిపోయి పెద్దకిష్టాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ గంగావత్ రాంసింగ్‌నాయక్ తన సొంద ఖర్చు రూ.10వేలతో ఇంటికి మారమత్తు పనులు చేపట్టారు. శ్రీను సర్పంచ్ రాంసింగ్‌నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగదీష్, సాయి, రాజేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## పెన్షనర్ల బకాయిలను వెంటనే చెల్లించాలి

**-మంత్రి సీతక్కకు వినతి**

**మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్9,ప్రభాతవార్త:**



పెన్షనర్లకు రావాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ కోరారు. గురువారం జిల్లాకు వచ్చిన మంత్రి సీతక్కకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి2024 నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగ, ఉపాద్యాయులకు నేటి వరకు బకాయిలు విడుదల చేయనందున వెంటనే విడుదల చేయాలని కోరారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 250మంది ఉద్యోగులు, ఉపాద్యాయుల బకాయిలు రాక అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయారని ఇప్పటికైనా న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. ఆయన వెంట సోమ గోవర్ధన్, వీరస్వామి, మురళీధర్ స్వామి, వెంకటేశ్వర్లు, ఆశయ్య తదితరులు ఉన్నారు.

## చేసిన సేవకు దక్కిన గౌరవం

**-టీపీసీసీ డాక్టర్ సెల్,మెడికల్ హెల్త్ విభాగం సెక్రటరీగా వీరన్ననాయక్**

**మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్9,ప్రభాతవార్త:**



టీపీసీసీ డాక్టర్ సెల్, మెడికల్ హెల్త్ విభాగం సెక్రటరీగా డాక్టర్ వీరన్ననాయక్ నియామకం కాగా గురువారం డాక్టర్ సెల్, మెడికల్ విభాగం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాజీవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వీరన్న నాయక్ మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానని తెలిపారు. ఈ పదవికి వన్నె తెచ్చే విధంగా నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్, డిసిసి జిల్లా అధ్యక్షులు డాక్టర ఉమామురళినాయక్, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, డిసిసి వైస్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు గార్లపాటి వెంకటరెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, బాదావత్ రామునాయక్, అంబటి వెంకటనారాయణ, అంబటి వీరభద్రం, జనార్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జ్యోతికరుణాకర్, గోపానాయక్, విజయ్‌నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, తొర్రూరు**

## రైతు అభ్యున్నతియే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**గార్ల,ఏప్రిల్9,ప్రభాతవార్త:**



రైతు అభ్యున్నతియే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని సీతంపేట గ్రామంలో చేపట్టిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశానికి వెన్నుముక లాంటి రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అన్ని విధాల కృషిచేస్తుందన్నారు. మద్య దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మకాలు జరిపి ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల మెజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పార్వతిహతిరాంనాయక్, సర్పంచ్‌లు మోతిలాల్, రాంసింగ్‌నాయక్, సొసైటి సీఈవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామారావు, నాయకులు కృష్ణగౌడ్, శంషాద్ బేగం, కుమార్, యాకుబ్‌పాషా, బాబులాల్, వీరన్న, మోహిన్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**గార్ల,ఏప్రిల్9,ప్రభాతవార్త:**



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్కను సిఐటియు అనుబంధ జీపి కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి, మండల యూనియన్ అధ్యక్షులు పిడమర్తి దాసులు కోరారు. గురువారం మండలంలోని సీతంపేట గ్రామానికి వచ్చిన రాష్ట్ర మంత్రి సీతక్కను కలసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, 51జీవోను రద్దుచేయాలని, గ్రీన్ చానెల్ ద్వారా వేతనాలు ఇవ్వాలని, కార్మికులకు 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కారణం లేకుండా సిబ్బందిని తొలగించరాదని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ 10లక్షలు ఇవ్వాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంగిలాల్, రమేష్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటి కోఆప్షన్ సభ్యులకు నామినేషన్ దాఖలు

**డోర్నకల్,ఏప్రిల్9,ప్రభాతవార్త:**



డోర్నకల్ మున్సిపాలిటిలోని మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా మాజీ ప్రజాప్రతినిధులకు అవకాశం ఉన్నందున గురువారం మాజీ వార్డు సభ్యులు నల్లబోలు శ్రీనివాసరావు ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ ఆశీస్సులతో నామినేషన్ పత్రం దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కాల సుమీర్ జైన్, మున్సిపల్ కౌన్సిలర్ వీరన్న, కాంగ్రెస్‌పార్టీ నాయకులు రాంబాబు, వీరబాయ్, శేఖర్, హరి తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని కోల్పోయినా.. తల్లి ప్రోత్సాహంతో ఉద్యోగం సాధించిన యువకుడు

**చిన్ననాగారం యువకుడికి కేంద్ర ప్రభుత్వ కొలువు..**

**యువతకు ఆదర్శంగా శ్రావణ్ కుమార్**

ఇనుగుర్తి, ఏప్రిల్ 9, (ప్రభాతవార్త):

నిరుపేద కుటుంబంలో పుట్టినా.. కష్టాలను ఎదురొడ్డి, పట్టుదలతో చదివి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు ఓ యువకుడు. మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన బైరు శ్రావణ్ కుమార్ (సిద్ధు) తన అద్భుత ప్రతిభతో గ్రామానికి, మండలానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టి నేటి యువతకు ఆదర్శంగా నిలిచాడు. బుధవారం సాయంత్రం విడుదలైన ఖిస్టాఫ్ సెలక్షన్ కమిషన్‌ఖి తుది ఫలితాలలో



శ్రావణ్ కుమార్ సత్తా చాటాడు. జాతీయ స్థాయిలో ఆల్ ఇండియా 7078వ ర్యాంకు, అలాగే ఓబీసీ కేటగిరీలో 2837వ ర్యాంకు సాధించాడు. ఈ అద్భుతమైన ర్యాంకుతో ప్రతిష్టాత్మక మైన ఖిఆఫీస్ సూపరింటెండెంట్‌ఖి పోస్టుకు ఆయన అర్హత సాధించాడు. శ్రావణ్ కుమార్ ది అత్యంత నిరుపేద కుటుంబం. పైగా గత రెండేళ్ల క్రితం తండ్రి బైరు వెంకన్న మృతి చెందడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ శ్రావణ్ కుంగిపోలేదు. తల్లి యాకలక్ష్మి మ్మ ఇచ్చిన ప్రోత్సాహం, తనపై తనకున్న ఆత్మవిశ్వాసం, అంతులేని పట్టుదలతో రేయింబవళ్లు కష్టపడి చదివాడు. తండ్రి లేని లోటును అధిగమించి, కేంద్ర ప్రభుత్వ శాఖలో సగర్వంగా కొలువు దక్కించు కున్నాడు. తండ్రి మరణించినా లక్ష్యం నుంచి పక్కకు తప్పుకోకుండా ఉన్నత ఉద్యోగం సాధించిన శ్రావణ్ కుమార్ ను చూసి మండల ప్రజలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యువతకు ఆదర్శప్రాయంగా నిలిచిన శ్రావణ్ ను, అతనికి అండగా నిలిచిన తల్లి యాకలక్ష్మి మ్మని పలువురు ప్రముఖులు, గ్రామస్తులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

## మానవత్వం చాటుకున్న ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్

**ఆపత్కాలంలో అండగా యువత..**

**మృతుడి కూతుళ్ళకు రూ.10 వేల ఆర్థిక సాయం**

ఇనుగుర్తి, ఏప్రిల్ 9, (ప్రభాతవార్త):

ఇనుగుర్తి మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మట్టపల్లి మధు కుటుంబానికి స్థానిక ఖిఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్‌ఖి సభ్యులు బాసటగా నిలిచారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి శోకసంద్రంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే సదుద్దేశంతో యువత ముందుకు రావడం స్థానికంగా పలువురి మన్ననలు పొందింది. మధు దశ దిన కర్మ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ బాధ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఇద్దరు కుమార్తెలకు భరోసా కల్పిస్తూ, వారి అవసరాల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో తోటివారికి సహాయం చేయడమే తమ అసోసియేషన్ ముఖ్య ఉద్దేశమని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ బాధ్యులు పెండ్లి మహేందర్, పెండ్యాల మహేష్, వల్లంల రాజేందర్, గద్దం సునీల్, ఆవుల జితేందర్, మట్టపల్లి హరీష్, గద్దం ప్రేమ్, మట్టపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన జాతి అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు దస్రూ నాయక్ పిలుపు**

ఇనుగుర్తి, ఏప్రిల్ 9, (ప్రభాతవార్త):

గిరిజన జాతి అభ్యున్నతికి, తండాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, నాయకులు సమిష్టిగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గిరిజన సంఘం నేత గుగులోత్ దస్రూ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం నాడు ఇనుగుర్తి మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో మండల పరిధిలోని గ్రామాల ఎస్టీ సర్పంచులకు, పలువురు ప్రధాన పదవులలో ఉన్న



గిరిజన నేతలకు ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన ప్రజాప్రతినిధులను, నాయకులను దస్రూ నాయక్ శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. సన్మానం అందుకున్న వారిలో రాము తండా సర్పంచ్ మీటూ నాయక్, లాలు తండా సర్పంచ్ లక్ష్మి మ్మ భర్త వెంకన్న, తారాసింగ్ తండా సర్పంచ్ భద్రు, పాత తండా సర్పంచ్ నరేష్ తదితరులు ఉన్నారు. సన్మాన అనంతరం దస్రూ నాయక్ మాట్లాడు తూ.. అట్టడుగున ఉన్న గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పదవులను కేవలం అలంకారప్రాయంగా చూడకుండా, గిరిజనుల సమస్యల పరిష్కారానికి, వారి విద్యా, ఉద్యోగ, ఆర్థిక ఎదుగుదలకు నిరంతరం పాటుపడాలని సూచించారు. గిరిజనులంతా ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే ఆశించిన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు జీవన్, బానోత్ సోమన్నలతో పాటు తండాల వాసులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన సమాజ రక్షణ...

**వ్యాధి గురించి తెలుసుకోవడం రక్షణకు మొదటి అడుగు**

**భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం డా బిఆర్ అంబేద్కర్ మైదానం నుండి డా బిఆర్ అంబేద్కర్ సెంటర్ వరకు ఎయిడ్స్ అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ స్టేడియం వద్ద భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..ఎయిడ్స్ నివారణే ఉత్తమ మార్గమని, సురక్షి త జీవనం ఆరోగ్యకరమైన సమాజమని అన్నారు. వ్యాధి గురించి తెలుసుకోవాలని అపుడే రక్షణ అపోహలు దూరం అవుతాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రక్షణకు కట్టుబడి ఉందని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులు తీసుకువస్తాయని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి సురక్షి త జీవన విధానాన్ని అనుసరించాలని సూచించారు.ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు వ్యాధి గురించి తెలుసుకోవడం రక్షణకు మొదటి అడుగు అనే సందేశాన్ని సమర్థవంతంగా చేరవేయగలిగామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులపై ప్రజల్లో సరైన అవగాహన కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు. వ్యాధి వ్యాప్తి మార్గాలు, నివారణ పద్ధతులు గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, అపోహలు, వివక్షలను నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమం నిర్వహణ ద్వారా ఎయిడ్స్ వ్యాధి గురించి సరైన సమాచారం ప్రజలకు చేరవేయడం, వ్యాధి నివారణపై అవగాహన పెంపొందించడం, మరియు బాధితుల పట్ల సమాజంలో ఉన్న వివక్షను తగ్గించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## నేడు భూపాలపల్లిలో ఉచిత భారీ ఆయుష్ వైద్య శిబిరం...

**ఉదయం ఇల్లందు క్లబ్‌లో యోగా శిబిరం..**

**.ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి...**

**జిల్లా ఆయుష్ వైద్యురాలు డాక్టర్ తనూజా రాణి**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, జిల్లా ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేక ఆయుష్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఆయుష్ వైద్యులు డాక్టర్ తనూజా రాణి గురువారం ప్రకటనలో తెలిపారు.హోమియోపతి పితామ



హుడు డాక్టర్ శామ్యూల్ హానిమాన్ జయంతిని పురస్కరించుకుని, నేడు (శుక్రవారం) తెలంగాణ ప్రభుత్వం మరియు ఆయుష్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఆయుష్ డైరెక్టర్ డా. శ్రీకాంత్ బాబు మరియు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డా. ప్రమీల దేవి ఆదేశాల మేరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఉదయం 6:30 గంటల నుండి 7:30 గంటల వరకు ఇల్లందు క్లబ్‌లో యోగా శిక్షణ ఉంటుందన్నారు. ఉదయం 9:30 గంటల నుండి భూపాల పల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని డిఈఐసి భవనంలో వైద్య శిబిరం ప్రారంభమవుతుందన్నారు. ఈ శిబిరంలో ఆయుర్వేద, హోమియోపతి మరియు యునాని వైద్య నిపుణులు అందుబాటులో ఉండి రోగులకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ముఖ్యంగా:ఆర్థరైటిస్ (కీళ్ల నొప్పులు),గ్యాస్ట్రిక్ సమస్యలు,కిడ్నీ సంబంధిత వ్యాధులు,చర్మ వ్యాధులు,రక్తపోటు (బీపీ ) మరియు మధుమేహం (షుగర్ ) వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ఉచితంగా చికిత్స మరియు సలహాలు అందించబడతాయన్నారు. కావున జిల్లాలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ ఆరోగ్య సమస్యలకు ఆయుష్ పద్ధతుల్లో మెరుగైన చికిత్స పొందాలని డా. తనూజా రాణి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరికాదు..

**పేద విద్యార్థులు చదువులకు తీవ్ర నష్టం...**

మహాదేవపూర్, ఏప్రిల్ 9, (ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రంలో ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఎస్ ఎఫ్ ఐ మండల కమిటీ సమావేశమై తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు విద్యార్థుల చదువుల అభివృద్ధికి గొడలిపెట్టని హైకోర్టు తీర్పును పునసమీక్ష చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు అన్నారు మాట్లాడుతూ.. ప్రైవేటు కళాశాలలు ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారని, అలాంటిది ప్రైవేటు యాజమాన్యాల బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వకుండా విద్యార్థుల నుండి వసూళ్లు చేయాలనే తీర్పు సరైనది కాదని, అణగారిన వర్గాల నుండి ఉన్నత విద్యలోకి వస్తున్న ప్రధానంగా ఈ ఫీజులు పొందే వారు పేద విద్యార్థులు వారిలో రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులలే ఈ పథకం కింద లబ్ది పొందుతున్నారని వారిని ఈ తీర్పు వల్ల మరింత వేధింపులు గురి అవుతారని ఎస్ఎఫ్ఐ పేర్కొంది. దీని వల్ల గతంలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు.ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.



## బిజెపి శిక్షణా తరగతులు

*గూడూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

మండలంలోని మచ్చర్ల గ్రామంలో గురువారం బిజెపి మండల కార్యకర్తల శిక్షణాశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా శిబిరంలో బిజెపి చరిత్ర-వికాసం,



బూత్ స్థాయిలో సంస్థాగత నిర్మాణం, కేంద్ర ప్రభుత్వ పథకాలు, బిజెపి కార్య పద్ధతి-సైద్ధాంతిక పునాది అనే అంశాలపై చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నాగులు అంశాలపై ఎనిమిది సెషన్లలో నాలుగు గంటల పాటు శిబిర నిర్వహణ జరిగినట్లు తెలిపారు. ఈ శిక్షణా శిబిరంలో జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వద్దిరాజు రాంచందర్‌రావు, మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు చెల్పూరు వెంకన్న, మెరెడ్డి సురేందర్, మణిచందన పాల్గొన్నారు.

## గూడూరు ఇంచార్జి ఎమ్మీఓగా సుజాత

*గూడూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

గూడూరు ఇంచార్జి ఎమ్మీఓగా స్థానిక జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎ సుజాతను నియమించారు. ఈమేరకు వరంగల్ ఆర్‌జెడి సత్య



నారాయణరెడ్డి గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసారు. ఎమ్మీఓగా సుజాతకు పూర్తి అదనపు భాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. గతంలో ఇంచార్జి ఎమ్మీఓగా విధులు నిర్వహించిన రవికుమార్ ఎసిబికి పట్టుబడి అరెస్టయిన క్రమంలో ఆయనను సస్పెండ్ చేస్తూ ఆ స్థానంలో సుజాతను అధికారులు నియమించారు.

## బిజెపి మండల కార్యదర్శిగా బాలు

*గూడూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని అప్పరాజుపల్లి



గ్రామానికి చెందిన మాలోతు బాలునాయక్ నియామకమయ్యాడు. ఈమేరకు బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు జారీ చేసిన నియామక ఉత్తర్వులను గురువారం బాలుకు అందజేసినట్లు మండల పార్టీ అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు తెలిపారు. కాగా తన నియామకానికి సహకరించిన నాయకులకు బాలు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ ఎఇకి దళితరత్న

*గూడూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

విద్యుత్‌శాఖ (ట్రాన్స్‌కో) ఎఇగా విధులు నిర్వహిస్తున్న గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన గజవెల్లి పరమాత్మ దళితరత్న అవార్డు అందుకున్నారు.




నిరుపేద కుటుంబానికి చెందిన పరమాత్మ కష్టపడి చదివి తన ప్రతిభతో ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే కాకుండా సేవాదృక్పథంతో తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న క్రమంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ పక్షాన పరమాత్మను దళితరత్న పురస్కారంతో సన్మానించారు. కాగా ఆయనకు ఈ పురస్కారం లభించడం పట్ల అతని బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

## మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

*కేసముద్రం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

మండలంలోని తాళ్లపూసపెల్లి గ్రామంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకుడు తులసి మొగ్గ రాజశేఖర్ మాట్లా



డుతూ రైతు ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకోవాలంటే నానా ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నదని, మార్కెట్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ అరకొర వసతులతో రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు స్పందించి తాళ్ల పూస పెల్లి గ్రామంలో గతంలో కేసముద్రం సింగిల్ విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేసిన సెంటర్లో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు రైతులు మండల బిక్షపతి గౌండ్ల యాదగిరి తులసి మొగ్గ వెంకన్న పలాస్టి ఉపేందర్ కాలేరు గోపయ్య పోథకం సుధాకర్ మహేందర్ భద్రయ్య నరసమ్మ పాల్గొన్నారు.

## ప్రత్యేక ట్రైబల్ రిలీజియన్ ను కేటాయించాలి

*కొత్తగూడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*

దేశ వ్యాప్తంగా జరిగే కులగణనలో ఆదివాసీల ప్రత్యేక సాంస్కృతి సంప్రదాయలు ఆచార వ్యవహారాలను పరిగ్ణనలోకి తీసుకొని ఆదివాసీలకు



ప్రత్యేక మతం (ట్రైబల్ రిలీజీయన్)ని కేటాయించలని తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క కు తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము మాహుబాద్ జిల్లా అధ్యక్షులు సువర్ణ పాక వెంకట రత్నం, కొత్తగూడ మండల అధ్యక్షులు పూనేం సందీప్ లు వినతిపత్రం అందజేశారు. అనంతరం తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ ను తన స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు.

## ఎసిబికి పట్టుబడ్డ ఉపాధ్యాయుల సస్పెన్షన్

*గూడూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

ఓ ఉపాధ్యాయుడి నుండి లంచం తీసుకుంటూ ఎసిబి వలకు చిక్కి అరెస్టయిన గూడూరు మండల ఇంచార్జి ఎమ్మీఓ, అయోధ్యాపురం హైస్కూల్ హెచ్‌ఎం జె రవికుమార్‌ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ విద్యాశాఖ వరంగల్ ఆర్‌జెడి కె సత్యనారాయణరెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేసారు. అదే విధంగా ఇతనితో పాటు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు పట్టుబడి అరెస్టయిన అదే పాఠశాల స్కూల్ అసిస్టెంట్ జి చంద్రమౌళిని కూడా జిల్లా విద్యాధికారి రాజేశ్వర్‌రావు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. మండలంలోని గుండెంగ శివారు వాగ్యాతండా ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం రవీందర్ తన పదవీ విరమణకు సంబంధించిన ఫైల్ తయారీ కోసం ఎమ్మీఓ డిమాండ్ మేరకు ఎమ్మీఓ రవికుమార్, స్కూల్ అసిస్టెంట్ చంద్రమౌళిలకు లంచం ఇస్తుండగా ఎసిబి అధికారులు ఈనెల 8న రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అరెస్టు చేసి గురువారం వరంగల్ ఎసిబి కోర్టులో హాజరు పరచిన విశయం తెలిసిందే. ఈ క్రమంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు వీరిద్దరిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసారు.




## ఘనంగా రాంజీ గోండ్ వర్ధంతి :

*కొత్తగూడ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

వంద ఏళ్ల కిందటే ఆదివాసీ బిడ్డలకు పోరాట పాఠాలు నేర్పిన వీరుడు, మాతృ భూమిఆదివాసీ ప్రజలను వెట్టి చాకిరీ నుండి విముక్తి పొందడం కోసం చిరునవ్వు తో ఉరి కొయ్యను ముద్దడిన గోండ్ వీరుడు రాంజీ గోండ్ 166వ వర్ధంతిని తుడుందేబ్బ ఆధ్వర్యంలో గురువారం



ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు పూనేం సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాంజీ గోండ్ చిత్ర పటానికి ఆదివాసీలు పూలమాల వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ప్రథమ స్వతంత్ర పోరాటంలో ఉమ్మడి ఆదిలాబాద్ నిర్మల్ ప్రాంతంలో రాంజీ గోండ్ సహా 1000 మంది వీరులను ఒకే మరి చెట్టుకు ఉరి తీయడం దేశ చరిత్రలో ఓ అతి పెద్ద ఘటన అన్నారు. అలాంటి వీరుడైన రాంజీ గోండ్ కి, వెయ్యి మంది ఆదివాసుల పోరాటానికి ఇప్పటికి గుర్తింపు లేదన్నారు. .వందల ఏళ్ల దేశంలో ప్రారంభమైన ప్రథమ స్వతంత్ర సంగ్రమాన్ని ఈ నెలన నడిపిన గోండ్ వీరుడు రాంజీ నాయకత్వంలో ఏకకాలంలో అటు ఆంగ్లేయులు ఇటు స్థానిక నైజం పాలకులతో పోరాటం కొనసాగిందన్నారు. మాతృభూమి కోసం ఆదివాసి ప్రజల వెట్టి చాకిరి నుండి విముక్తి పొందడం కోసం చిరునవ్వుతో ఉరికొయ్యాల ముద్దాడిన ఆ వీరుల స్ఫూర్తి ఆదివాసీలకు ప్రేరణగా నిలవాలన్నారు. కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు పెనక వెంకన్న, వజ్జ సారయ్య, ఈక సురేందర్, తూర్స క్రిష్ణ, కుంజ రామస్వామి, కుంజ సమ్మయ్య, తోలేం చలపతి రావు, కంగాల వెంకన్న, మంకిడి ఉపేందర్, జక్కుల నర్సయ్య, ఎం ఈ ఓ గుమ్మడి లక్షి ్మ నారాయణ డా. వాసం వీరస్వామి, సువర్ణ పాక సుబ్బారావు, సిద్ధబోయిన సారంగ పాణి, పెనక ప్రభాకర్ పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ ధరించాలి

*కేసముద్రం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాద బారిన పడి ఎంతోమంది చనిపోతున్నారని దీనికి కారణం మద్యం గంజాయి తాగి వాహనాలు నడపడం హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాద బారిన పడి ఎంతోమంది చనిపోతున్నారని జిల్లా ఎస్పీ ఆదేశాలతో కేసముద్రం సీఐ సత్యనారాయణ ఎస్సై క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన నిర్వహిస్తూ మత్తు పానీయాలు సేవించి వాహనాలు నడప రాదని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ ధరించడం వలన ప్రాణాలు కాపాడుకోవచ్చు అని గంజాయి కి బానిస కావద్దని అవగాహన కార్యక్రమాలను చేయడం మొదలుపెట్టారు. దీనితో మండలంలోని గ్రామాలలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తీర్మానాలు చేస్తూ హెల్మెట్లు ధరిస్తున్నారు. వెంకటగిరి గ్రామంలో సర్పంచ్ భూక్య జ్యోతి గ్రామసభ నిర్వహించి 33 హెల్మెట్లను కొనుగోలు చేశారు. మండలంలోని చాలా గ్రామాలలో హెల్మెట్ ధరించాలని తీర్మానం చేస్తూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ప్రమాదాలు జరుగుతే హెల్మెట్ ఉండడంవల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చుప్రతి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు



చేసుకోవాలని అలాగే యువత మత్తు పానీయాలు గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండి యువత పెడదారి నా పడకుండా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదోహరించాలని తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను ఓమ్ము చేయకుండా సరైన మార్గంలో వెళ్లాలని సిఐ అన్నారు.

# పైపుల ద్వారా సహజ వాయువు
# వినియోగాన్ని పెంచుతూ ఎల్‌పిజి ఆధారాన్ని తగ్గించాలి

**జయశంకర్ భూపాలపల్లి**
**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**
**సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్**
**విస్తరణపై శాఖల**
**సమన్వయం అవసరం**
**జిల్లా స్థాయి సమావేశంలో**
**కలెక్టర్ రాహుల్ శర్మ**
**పైప్‌లైన్ నేచురల్ గ్యాస్, సిఎన్‌జి**
**వినియోగం ప్రోత్సహించాలి**
**ప్రజలకు అవగాహన**
**కల్పించాలని కలెక్టర్ సూచన**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పైపుల ద్వారా సహజ వాయువు వినియోగాన్ని పెంచడం ద్వారా ఎల్‌పిజిపై తగ్గించాలనే లక్ష్యంతో, సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ మౌలిక వసతుల విస్తరణ ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన జిల్లా స్థాయి




నగర గ్యాస్ పంపిణీ (సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సి జి డి ) నెట్‌వర్క్ విస్తరణ, వాణిజ్య ఎల్‌పిజి సరఫరా పరిస్థితులు మరియు పైపుల ద్వారా సహజ వాయువు ( పి ఎన్ జి ) వినియోగాన్ని ప్రోత్సహించే అంశాలపై రెవెన్యూ, పోలీస్, అటవీ, పౌర సరఫరాలు, మున్సిపల్, పంచాయతి, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, మెగా తదితర శాఖల అధికారులతోసమావేశం నిర్వహించారు. సంక్షోభం కారణంగా దేశంలో ఎల్‌పిజి సరఫరాలపై ప్రభావం పడుతున్న నేపథ్యంలో, భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక చర్యలను చేపట్టినట్లు వివరించారు. మెగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు అవసరమైన అనుమతులు త మంజూరు, తవ్వకాలు మరియు పునరుద్ధరణ పనులకు అనుమతులు సులభతరం చేయడం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌మాట్లాడుతూ పిఎన్జి వినియోగాన్ని విస్తరించడం ద్వారా ఎల్‌పిజి కొరత సమస్యను అధిగమించవచ్చునని తెలిపారు. అందుకు సంబంధిత శాఖలు, సంస్థలు సమన్వయంతో పని చేసి లక్ష్యాలను త్వరితగతిన సాధించాలని పేర్కొన్నారు. ప్రజలకు ఇంధన భద్రతను కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వైపు లైను ద్వారా నేచురల్ గ్యాస్ (సిఎన్జి) కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గృహ, వాణిజ్య వినియోగదారులకు పైప్ లైను ద్వారా నేచురల్ గ్యాస్ (సిఎన్జీ), కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సిఎన్జీ)లను సరఫరా చేసేందుకు పైప్ లైన్ల ద్వారా చేపట్టే ప్రక్రియ గురించి మేఘా గ్యాస్ ప్రతినిధులు వివరించారు. గ్యాస్ సరఫరాకు సంబంధించి వివిధ అంశాలపై కలెక్టర్ మేఘా పైప్డ్ నేచురల్ గ్యాస్ ఎక్కడెక్కడ మేఘా పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) గ్యాస్ సరఫరా అవుతుంది, జిల్లాకు ఏ విధంగా సరఫరా చేస్తారు గ్యాస్ సబ్సిడీ గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, డిపిఓ శ్రీలత, మిషన్ భగీరథ ఈఈ స్వప్న, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్‌మేఘా గ్యాస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు వరం ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం

**నెలకు రూ.5,000 స్టైపెండ్‌తో శిక్షణ**
**రూ. 6,000 వన్‌టైమ్ గ్రాంట్**
**1825 ఏళ్ల లోపు వారు అర్హులు**
**జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సిద్ధార్థ వెల్లడి**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

దేశంలోని నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధిని అందించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకంను ప్రవేశపెట్టిందని జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సిద్ధార్థ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ పథకం అమలు చేయబడుతోందని ఆయన పేర్కొన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పథకం వివరాలను వెల్లడించారు. దేశంలోని అగ్రశ్రేణి కంపెనీలలో ప్రత్యక్షంగా పనిచేస్తూ, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునే సువర్ణావకాశం యువతకు లభిస్తుందన్నారు. దీనివల్ల భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందేందుకు వీలుంటుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణా కాలంలో ప్రభుత్వం మరియు సంబంధిత కంపెనీల ద్వారా నెలకు సుమారు రూ.5,000 వరకు గౌరవ వేతనం (స్టైపెండ్) అందుతుందన్నారు. దీనితో పాటు, ఇంటర్న్‌షిప్‌లో చేరిన సమయంలో ప్రభుత్వం ఒకేసారి రూ.6,000 అదనపు గ్రాంట్‌ను కూడా అందిస్తుందన్నారు. అభ్యర్థులు 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలన్నారు. ఈ ఇంటర్న్‌షిప్ వ్యవధి 12



నెలల (ఒక ఏడాది) పాటు ఉంటుందన్నారు .ప్రస్తుతం పూర్తిస్థాయి ఉద్యోగాల్లో ఉన్నవారు లేదా ఆదాయపు పన్ను చెల్లించే కుటుంబాలకు చెందిన వారు ఈ పథకానికి అర్హులు కారన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ పమింటర్న్‌షిప్ . ఎంసీఏ.గౌవ్ .ఇన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జీఎం సూచించారు. సందేహాల నివృత్తి కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800116090 ను సంప్రదించవచ్చని లేదా ప్రకటనలో ఇచ్చిన క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి నేరుగా రిజిస్టర్ చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ గొప్ప అవకాశాన్ని నిరుద్యోగ యువత వినియోగించుకొని, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సిద్ధార్థ పిలుపునిచ్చారు.

# ఎన్‌సీసీ విద్యార్థులతో క్లీన్ అండ్ గ్రీన్

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నాల్గవ తెలంగాణ ఎయిర్ స్క్వాడ్రాన్ ఎన్‌సిసి ఫ్లైయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి.ప్రసాద్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం స్కూల్ అఫ్ మానేజ్మెంట్ ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి పాల్గొన్నారు. అనంతరం ఎన్‌సిసి కాడేట్స్ నుద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన, స్థిరమైన పర్యావరణ స్పృహతో కూడిన క్యాంపస్‌ను రూపొందించడంలో మీ భాగస్వామ్య నిబద్ధతను ప్రతిబింబిస్తుందని, పరిశుభ్రత,



పచ్చదనం కేవలం బాధ్యతలు మాత్రమే కాదు, మెరుగైన భవిష్యత్తును రూపొందించే ముఖ్యమైన విలువలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా, విద్యార్థులు, సిబ్బందిలో పర్యావరణ అవగాహన, క్రమశిక్షణ సామాజిక బాధ్యత యొక్క భావాన్ని కలిగించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఏ సురేష్, సోమశేఖర్, డాక్టర్ ఏ.రమేష్, డాక్టర్ ఎమ్,గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

– మానవీయ భవనంలో క్లీన్ అండ్ గ్రీన్ ..:

తెలంగాణ ప్రభుత్వ ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా విశ్వవిద్యాలయ హ్యూమానిటీస్ బిల్డింగ్ లోని విభాగాలు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించాయి. పరిసరాల్లో ఉన్న చెత్త, చెదారం, అలాగే ఉపయోగించని వస్తువులను తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ ఎం. లింగయ్య, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ ఓ.మోహన్ పాల్గొనగా పరిశోధకులు విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

# టీజీసిహెచ్ఇ చైర్మన్‌ను కలిసిన సిపి జెఈటీ కన్వీనర్ రాజేందర్

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :



2026–27 విద్యా సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ పీజీ కోర్సులకు నిర్వహించనున్న సీపీగేట్ కన్వీనర్‌గా నియమితులైన విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆచార్యులు, విభాగాల డీన్, పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల, హైదరాబాద్‌లో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఆచార్య బాలకిష్టా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆచార్య బాలకిష్టారెడ్డి, ఆచార్య రాజేందర్‌ను అభినందించారు.

# గ్రామపంచాయతీల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

**మంత్రి సీతక్కను కలిసిన సర్పంచులు**

బయ్యారం,ప్రభాత వార్త,ఏప్రిల్ 9



బయ్యారం మండలంలోని 29 పంచాయతీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు ఇచ్చి ఆదుకోవాలని బయ్యారం మండల గ్రామ పంచాయతీ సర్పంచులు గిరిజన శిశు సంక్షేమ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందించారు. మండలంలో గురువారం కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ ఇంటికి రావడంతో సర్పంచులు మంత్రిని, ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్యను కలిసి గ్రామాల అభివృద్ధిలో భాగంగా బోర్వెల్,సిసి రోడ్లు,సోలార్ లైట్లు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి,సర్పంచ్ లు భూక్యా ప్రవీణ్ నాయక్,బానోత్ లింగా నాయక్,సరస్వతి రాందాసు నాయక్, వెంకన్న,వనిత,తిరుమల ప్రభాకర్ రెడ్డి,వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

# సముచిత స్థానం కల్పించాలంటూ వినతి

నెల్లికుదురు ఏప్రిల్ 9 ప్రభాతవార్త :

రాష్ట్రస్థాయి ఏదైనా కార్పొరేషన్ లో చైర్మన్ గా అవకాశం కల్పించి సముచిత స్థానం కల్పించాలని కోరుతూ స్థానిక మండల మాజీ జెడ్పిటిసి మాజీ ఉమ్మడి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ హెచ్ వెంకటేశ్వర్లు గురువారం సుమారు 200 మందితో జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయకులకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పార్టీలో పని చేస్తూ పార్టీకి విధేయుడుగా ఉన్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు తనకు రాష్ట్రస్థాయిలో ఏదైనా కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చేలా సిఫారసు చేయవలసిందిగా వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్లా యాదవ రెడ్డి, మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, సర్పంచ్ పులి వెంకన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్ది రాజేష్, ఓబీసీ నాయకులు ఆకుతోట సతీష్ రత్నపురం యాకయ్య, మోనేందర్, వెన్నం క్రాంతి, పూర్ణచందర్,వార్డు సభ్యులు హెచ్ కృష్ణయ్య, ఉపేందర్, బండి యాకయ్య, సమ్మయ్య, నరసయ్య, హెచ్ రవి, మల్లేష్, అశోక్ తదితరులు ఉన్నారు



## చిన్నారులకు పోషకాహార కిట్ల పంపిణి

ఏప్రిల్ 09(ప్రభాతవార్త)కాజిపేట్

మండల్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక,ఆరోగ్య వారోత్సవాలలో బాగంగా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, లోడీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెగా ఎయిడ్స్ అవగాహనా కార్యక్రమం లో భాగంగా దిర్ఘకాలిక వ్యాధి తో జీవిస్తున్న చిన్నారులకి పోషక ఆహార కిట్ల పంపిణి లోడి సంస్థ ఆధ్వర్యంలో ఫాతిమా నగర్ లో,హనుమకొండ జిల్లా అడిషనల్,కలెక్టర్,ఎన్.రవి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి సమాజ ప్రగతికి చిహ్నాలు కనుక వారికి విద్య, వైద్యం,నాణ్యమైన పోషక ఆహారాన్ని అందించడం ద్వారా ఆరోగ్య సమాజాన్ని సాధించవచ్చు అని తెలియజేశారు.చిన్నారులకు నైతికంగా, అండగా ఉండడమే కాకుండా వారికి మనోధైర్యాన్ని ఇస్తూ పోషకాహార కిట్ లను అందిస్తున్న లోడి సంస్థ ను ఆయన అభినందించారు.జిల్లా వైద్య ఆరోగ్య శా ఖఅధికారి,డాక్టర్,అప్పయ్య మాట్లాడుతు పిల్లలు అతిసాధారణంగా ఎదురుకునే రక్తహీనత, ఎత్తుకు తగ్గ బరువు వంటి సమస్య లను ఆదిగమించడానికి ఇటువంటి పోషకహార కిట్ల ఎంతగానో ఉపయోగ పడతాయని తెలియజేసారు.లోడి స్వచ్ఛంద సంస్థ గత 20 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం లో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ స్వప్న మాధురి, డెమో అశోక్ రెడ్డి, ఐసీటీసీ సూపర్వైజర్, రామకృష్ణ, డాటా మేనేజర్ కమలాకర్, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

## స్నేహానికి ప్రతీకగా నిలిచిన సహాయం.

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన తెప్ప రవి ఈనెల 5న, గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు, వారి కుటుంబానికి అండగా నిలిచారు. తనతో కమలాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 198788 విద్యా సంవత్సరంలో పదవ తరగతి బ్యాచ్ చెందిన తోటి స్నేహితులు అంతా కలిసి జమ చేసిన 34 వేల రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా రవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రవి స్నేహితులతో పాటు గడిపిన చిన్ననాటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు. "స్నేహం అంటే ఒకరినొకరు కలుసుకోవడం కాదు, ఒకరి కోసం ఒకరు ఉండటం" అనే మాటలను సార్థకం చేస్తూ, తోటి స్నేహితుడి కుటుంబానికి సహాయం చేయడానికి ముందుకొచ్చిన స్నేహితులను గ్రామస్తులు ప్రశంసించారు

## మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల ఏప్రిల్ 9 (ప్రభాత వార్త )



మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.గురువారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాలపట్టణ, పరకాల, దామెర, ఆత్మకూరు,నడి కూడ మండలాల పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్రాల్లో స్మార్ట్ ఫోన్ల వినియోగం ద్వారా ప్రజలకు పారదర్శకంగా అంగన్వాడి సేవలు అందుతాయని అన్నారు.పరకాల ప్రాజెక్ట్ పరిధిలో 165 మందికి స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశామన్నారు.ఐసిడిఎస్ ద్వారా గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, 06 సంవత్సరాల పిల్లలకు,6 రకాల సేవలు అందించడం జరుగుతుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. గర్భిణీలు, బాలింతల చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని ఆన్లైన్లో నమోదు చేయడానికి మొబైల్ ఫోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆయా ఆ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

## అంగన్వాడీల సేవలు వెలకట్టలేనివి

ఏప్రిల్ 09(ప్రభాతవార్త)కాజిపేట్

మండల్ మడికొండలోని మా గార్డెన్స్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ కార్యక్రమానికి శాసనసభ్యులు,కేఆర్.నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్,కడియం.కావ్య ముఖ్యఅతిథిగా,హాజరయ్యారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పార్లమెంటు సభ్యురాలు,డాక్టర్, కడియం.కావ్య,మాట్లాడుతూ,అంగన్వాడీ కార్యకర్తల సేవలు సమాజానికి అమూల్యమైన వని, వారి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. అంగన్వాడి టీచర్‌లు చిన్నారుల పోషణ, గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.గర్భం దాల్చినప్పటి నుంచి మహిళలకు పోషకాహారం అందించడంతో పాటు పుట్టిన చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్యలో వారు అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు.స్మార్ట్‌ఫోన్ల పంపిణీతో ప్రభుత్వ పథకాల అమలు మరింత వేగవంతమవుతుందని, సమాచారం లబ్ధిదారులకు సులభంగా చేరుతుందని పేర్కొన్నారు. డిజిటల్ సాంకేతికత వినియోగంతో అంగన్వాడి సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మారుతాయని అభిప్రాయ ఎపడ్డారు.పిల్లల మానసిక స్థితిని గుర్తించడం, వారి అభివృద్ధిని పర్యవేక్షించడం కూడా అంగన్వాడి టీచర్‌ల



బాధ్యతలో భాగమని తెలిపారు. ఆటిజం వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా సరైన వైద్యం అందించవచ్చని, ఇందులో వారి పాత్ర ముఖ్యమని వివరించారు.మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొంటూ, ప్రతి మహిళ ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యవంతమవుతుందని అన్నారు.అంగన్వాడి వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళల సాధికారతకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఎంపీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామ్ రెడ్డి, డీ.డబ్ల్యూ.ఓ విశ్వజ, సి.డి.పి.ఓ,స్థానిక ప్రజా ప్రతినిధులు అంగన్వాడీ టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## గూడూరు పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ



కమలాపూర్: ప్రభాత వార్త

.కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి గురువారం సర్పంచ్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈజీఎస్ పథకం ద్వారా రూ.32 లక్షల నిధులు మంజూరు కావడంతో స్థానిక సర్పంచ్ వనజ కళాధర్ ఈ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు పాఠశాల అభివృద్ధి చాలా అవసరమని, ఈ దిశగా తమ పూర్తి సహకారం ఉంటుందని సర్పంచ్ పేర్కొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి సర్పంచ్, గ్రామస్తుల సహకారం ఎంతో ఉందని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ మమత నాగరాజు, వార్డు సభ్యులు పిల్లల రాజు, శివ, మధు, ప్రసాద్, పాక రాజు, పాఠశాల ఉపాధ్యాయులుజె కె. నాయుడు,అనిల్ కుమార్, శ్రీరామ చంద్రమూర్తి,మాధురి,సంధ్య రాణి,జయ, లలిత, విష్ణు ప్రియ,నాయకులు నరేష్, కుమారస్వామి, చంద్రశేఖర్, అంగన్వాడి టీచర్ కోమల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మినీ ట్యాంక్ బండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

పరకాల ఏప్రిల్ 9 (ప్రభాత వార్త

)దామెర చెరువు మినీ ట్యాంక్ బండ్ పునరుద్ధరణ పనులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. గురువారం పరకాల పట్టణ కేంద్రంలో రూ 3.14 కోట్లతో చేపట్టనున్న దామెర చెరువు ట్యాంక్ బండ్ పునరుద్ధరణ పనులను అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దామెర చెరువు మినీ ట్యాంక్ బండ్‌ను ఆధునికంగా అందంగా తీర్చిదిద్ది ప్రజలకు ఆకర్షణీయ ప్రదేశంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే లక్ష్యంతో చెరువును అభివృద్ధి చేస్తామని,అలాగే చెరువు చుట్టూ రింగ్ బండ్ ఏర్పాటు చేసి, ప్రజలకు సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.ఈ అభివృద్ధి పనులు పూర్తయ్యాక పరకాల పట్టణానికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు ప్రజలకు విశ్రాంతి, వినోదానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## హనుమకొండ జిల్లాను వరంగల్ జిల్లాలో కలిపి అభివృద్ధి చేయండి

ఏప్రిల్ 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:హనుమకొండ జిల్లాను వరంగల్ జిల్లాలో విలీనం చేసి ఈ మహా నగరాన్ని రెండవ అతిపెద్ద నగరంగా తీర్చిదిద్దాలని పౌర సంఘాలు, మేధావులు, నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని హనుమకొండ ప్రెస్ క్లబ్ లో పౌర సంఘాలు మేధావులు నాయకులు నిర్వహించిన సదస్సుకు విశ్రాంత ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అధ్యక్షత వహిస్తూ మహానగర అభివృద్ధిని నిర్లక్ష్యం చేయకూడదు అన్నారు. వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధిస్తే రాష్ట్ర రాజధానితో పాటు ఉమ్మడి జిల్లాల కేంద్రాలు అభివృద్ధి చోదక కేంద్రాలుగా ఎదుగుతాయని ఆశించిన రాష్ట్ర ప్రజలకు తీవ్ర నిరాశే మిగిలిందని గత 40 సంవత్సరాల నుండి తెలంగాణ అభివృద్ధి అంటే కేవలం హైదరాబాదు నగరం అభివృద్ధిగానే కొనసాగుతున్నదని, అన్ని జిల్లాలతో కలిసి మూడు కోట్ల ఆరవై లక్షల ప్రజల అభివృద్ధి కావాలని కోరారు. ముఖ్యంగా హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద నగరంగా ఎదుగుతున్న వరంగల్ నగరాన్ని ముక్కలు చేసి, నగరం భూములను పార్కులను కబ్జా చేసి, జైలును కూలగొట్టి భూములు మహారాష్ట్ర బ్యాంకుకు తాకట్టు పెట్టి నగరం అభివృద్ధిని విచ్ఛిన్నం చేశారని, ప్రస్తుత ప్రభుత్వం కూడా రెండు జిల్లాలను కలపడం లోను, వరంగల్ మహానగర పునర్నిర్మాణం చేయడంలో తత్సారం చేస్తుందని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని కొత్త జిల్లాలు రాష్ట్ర అనేక జిల్లాల కంటే వెనుకబడి ఉన్నాయని ముఖ్యంగా హనుమకొండ జిల్లా దయనీయంగా చివరగా 33 వ స్థానంలో ఉన్నదని ఫోరం ఫర్ బెటర్ వరంగల్ చైర్మన్ కొండూరు సుధాకర్ ప్రభుత్వ గణాంకాలతో వివరించారు. వరంగల్ మాజీ మేయర్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ టి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యమ ఫలితంగా ఈ రెండు జిల్లాలను వరంగల్ జిల్లాగా ప్రకటించడానికి సిద్ధపడ్డ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనను ఆక్షేపిస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం చేసిన ప్రకటన అడ్డు పుల్లగా మారిందని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఇతర జిల్లాల ప్రజల మనోభావాలను గౌరవిస్తూనే 1400 సంవత్సరాల చారిత్రిక నేపథ్యం గల వరంగల్ నగర ప్రజల ఆకాంక్షను ఇంకెంతో కాలం నిర్లక్ష్యం చేయకూడదన్నారు. వరంగల్ ఈస్ట్ చుట్టూ ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు, అభివృద్ధికి అవసరమైన జంక్షన్ లను నిర్మాణం చేసి మౌలిక వసతులతో పారిశ్రామిక అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు చుక్కయ్య మాట్లాడుతూ వరంగల్ మహా నగర అభివృద్ధిని అడ్డుకున్నారని అనేక పోరాటాలకు పురిటిగడ్డ అయినా వరంగల్ నగర ప్రజల ఐక్యతను, రాజకీయ చైతన్యాన్ని ఓర్వలేకనే నగరాన్ని విభజించడం జరిగిందన్నారు. ప్రముఖ జర్నలిస్టు దాసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా మంత్రులు పార్లమెంటు సభ్యులు ఐక్యతతో ప్రభుత్వాన్ని ఒప్పించి నగర ఏకీకరణ తో పాటు జిల్లా పునర్నిర్మానాన్ని వేగవంతం చేయాలన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు వెంకటరాజ్యం మాట్లాడుతూ కేవలం పాలకుల కాంట్రాక్టు, వ్యాపారాల కొరకే నగరాన్ని విభజించారని నగర ప్రజలు ఎన్నడూ కోరలేదన్నాడు. ప్రొఫెసర్ వీ రవీందర్, టి శ్రీనివాస్, డాక్టర్ విజయలక్ష్మి, వి బాబురావు, ప్రముఖ అడ్వకేట్ చిల్లా రాజేంద్రప్రసాద్, జిలకర శ్రీనివాస్, సోమ రామమూర్తి, సాయిని నరేందర్, సంఘానీ మల్లేశ్వర్, డా. వీరస్వామి, రాయపురపు సాంబయ్య, సోమిడి శ్రీనివాస్, వనజా పటేల్, సిరిపురం అరుణ, మాదిరెడ్డి మల్లారెడ్డి, దార బోయిన సతీష్, డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దానం ద్వారా ఐదుగురికి ప్రాణదానం

ఏప్రిల్ 08, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఇ.వి. శ్రీనివాస్ రావు తమ్ముడు, తెలుగు యువత రాష్ట్ర నాయకుడిగా సేవలందించిన ఇ.వి. సతీష్ కుమార్ (56) బ్రెయిన్ హెమరేజ్ కారణంగా హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం బ్రెయిన్ డెడ్ స్థితిలో కన్నుమూశారు. సామాజిక, రాజకీయ రంగాలలో చురుకుగా పనిచేసిన ఆయన ప్రజలకు చేరువైన నాయకుడిగా గుర్తింపు పొందారు.



ఆయన అకస్మాత్తు మరణం కుటుంబ సభ్యులకు, స్నేహితులకు తీరని లోటుగా మిగిలింది. ఈ విషాద సమయంలోనూ కుటుంబ సభ్యులు అసాధారణ ధైర్యంతో ముందుకు వచ్చి, ఆయన అవయవాలను దానం చేయాలని నిర్ణయించారు. ఈ మహోన్నత నిర్ణయం ద్వారా ఐదుగురికి కొత్త జీవితం లభించనుంది. సమాజానికి ఆదర్శంగా నిలిచే ఈ చర్యను పలువురు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా సతీమణి ఇ.వి. అనురాధ, కుమారుడు ఇ.వి. అమయ్ రాణా మాట్లాడుతూ, ఆయన అవయవ దానం ద్వారా ఇతరులకు జీవం దక్కడం తమకు ఓదార్పునిచ్చిందని, ఆయన సేవా భావం ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇక ఆయన అంత్యక్రియలు శుక్రవారం (1042026) ఉదయం 11 గంటలకు శివముక్తి ధామం, పద్మాక్షమ్మ గుట్ట హనుమకొండలో కుటుంబ సభ్యులు, ఆత్మీయుల సమక్షంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సతీష్ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము."అవయవ దానం – జీవదానం" అనే సందేశాన్ని సమాజానికి అందించిన ఆయనకు ఇదే మా వినమ్ర నివాళి అని, ఆయన మిత్రబృందం మరియు కుటుంబ సభ్యులు అన్నారు.

## చర్లపల్లి గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

నడికుడ,ఏప్రిల్ 09(ప్రభత వార్త)

: చర్లపల్లి గ్రామ అభివృద్ధి నా లక్ష్యం అని గురువారం గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్ తెలిపారు.హన్మకొండ జిల్లా,పరకాల నియోజకవర్గం లో ని నడికుడ మండలం చర్లపల్లి గ్రామం లో మురికి కాల్వలో చెత్త తొలగింపు కార్యక్రమం లో భాగం గా పంచాయతీ సిబ్బంది తో కలిసి సర్పంచ్ గ్రామంలోని కాలనీ శుభ్రత చేయించారు. చర్లపల్లి లో పారిశుధ్యం లోపం లేకుండా చూడాలని ప్రతి రోజు వివిధ కాలనీ లో మురికి కాల్వల ను తీయించాడం జరుగుతుందన్నారు. పల్లె ప్రకృతి వనం నర్సరీ మరుగుదొడ్ల నిర్మాణం నూతన పైప్ లైన్ తో పాటు మౌలిక సదుపాయాల కల్పన నీటి సమస్యను గుర్తించి బోర్లను మరమ్మతు పనులు చేసి పంపు మోటార్లను బిగించారు. రాబోయే వేసకాలంలో గ్రామపంచాయతీ లోని కాలనీ కూడా నీటి కొరతతో ఇబ్బందులకు గురి కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని సర్పంచ్ అన్నారు. గ్రామ ప్రజల మౌలిక వసతులు కల్పించడం వాటి పరిష్కరించడమే తన ముందున్న లక్ష్యమని ప్రభాత వార్త తో తెలిపారు. ప్రజల అవసరాలు తీర్చడమే నా ముందున్న మొదటి కర్తవ్యం గా భావించి గ్రామ అభివృద్ధిలో అనునిత్యం శ్రమిస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించడమే జరుగుతుందని రేణుక పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. చర్లపల్లి గ్రామ ప్రజల రుణం తీర్చుకునే అవకాశం కలిపించిన నా గ్రామ ప్రజలకు పేరు,పేరు,నా ధన్యవాదాలు తెలిపారు

## రాయపర్తి కి చెందిన అసైన్డ్ భూముల్లో ఫ్లాటు చేసి అమ్మకం

రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 8

రాయపర్తి మండల కేంద్రంలో 563 జాతీయ రహదారి కి తూర్పు వైపున రోడ్డును ఆనుకుని అసైన్ ల్యాండ్ ఉంది. దీనిమీద కన్నుబడిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దాంట్లో కొంత భాగాన్ని ప్లాట్ గా మార్చి 400 గజాల స్థలాన్ని అమ్మడం జరిగింది. అది 2021లో అప్పటి ఎమ్మార్వో దీనిని గుంటలలోకి మార్చి పట్టా పాస్ బుక్ పంపిణీ చేశారు. ఇంటి భూమిలో సదరు వ్యక్తి కనీసం ముళ్లకంచే ఏర్పాటు చేసినాడు. ఇందులో చాలా తెలివైన పని చేసింది ఏమిటి అంటే అమ్మిన వ్యక్తి 14 76/అ/1/1 లో 400 గజాలకి పట్టా చేస్తారు. కానీ భూమి సరిహద్దులు గవర్నమెంట్ ల్యాండ్ లో 14 77/11లో ఉంటుంది. భూమిలోనే కనీసం ముళ్లకంచె పాతి మొరం పోస్తారు. ఇది సుమారుగా 12 నుంచి 14 లక్షలకు అమ్మినట్టు తెలియ వస్తుంది. గవర్నమెంట్ ల్యాండ్ ను తక్షణమే ఎమ్మార్వో స్పందించి కనీసం తొలగించి స్వాధీనం చేసుకొని గవర్నమెంట్ హద్దును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఎమ్మార్వోను వివరణ కోరగా గత ఆరు నెలల నుండి చేస్తాము తీసేస్తాము అని కాలయాపన చేస్తున్నాడు.

## ఉద్యోగం ఇప్పిస్తానని.. వివాహితను ట్రాప్

ఆరు తులాల బంగారంతో ఉడాయింపు.

.యూట్యూబ్ ఛానల్ సిఇఒ నిర్వాకం..న్యాయం చేయాలని పిల్లలతో భర్త వేడుకోలు..

( పరకాల ప్రభాత వార్త )

తాను పేరున్న జర్నలిస్టును, పెద్ద పెద్ద అధికారులతో మంచి సంబంధాలు ఉన్నవని ఓ వివాహితకు మాయ మాటలు చెప్పి పోలీసు ఉద్యోగం ఇప్పిస్తానని ట్రాప్ లో పడేసిన ఓ యూట్యూబ్ ఛానల్ సిఇఒ ఉదంతం పరకాలలో వెలుగులోకి వచ్చింది.వివాహిత కుటుంబానితో ఉన్న దూరపు బంధుత్వాన్ని ఆసరాగా చేసుకుని సదరు జర్నలిస్ట్ ఆ మహిళతో చనువు ఏర్పర్చుకొని ఉద్యోగం ఇప్పించే పేరిట ఆరు తులాల బంగారాన్ని కూడా కాజేయడం విస్మయం కలిగిస్తోంది. బంగారంతో వివాహిత ఇంట్లో నుంచి వెళ్లిపోవడంతో తన ఇద్దరు పిల్లలతో భర్త,తల్లి దండ్రులతో కలిసి గురువారం పరకాల ప్రెస్ క్లబ్ కు వచ్చి గోడు వెళ్లబోసుకున్నారు. విలేకరులకు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం రంగాపురంకు చెందిన నయీమ్ పాషా పరకాలలో యూట్యూబ్ ఛానల్ జర్నలిస్ట్ గా పని చేస్తూ హన్మకొండ జిల్లా కమలాపురం కు చెందిన ఎండి మసూద్ కుటుంబానితో పరిచయం ఏర్పర్చుకున్నాడు. ఈ క్రమంలో మసూద్ భార్యకు పోలీస్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి చనువు పెంచుకున్నాడు.తన భార్యకు మాయ మాటలు చెప్పి ఉద్యోగం పేరిట ఆరు తులాల బంగారాన్ని కాజేశాడని వివాహిత భర్త మసూద్ తెలిపాడు.కొద్ది రోజుల క్రితం ఇంట్లో చెప్పకుండా తన భార్య వెళ్ళిపోయిందని, దీనికి జర్నలిస్ట్ నయీమ్ పాషా కారణమని చెప్పాడు. జర్నలిస్ట్ ముసుగులో తన కుటుంబానికి ద్రోహం చేసిన నయీమ్ పాషా నుంచి తమకు న్యాయం చేయాలని, ఈ విషయమై పోలీసులను ఆశ్రయించనున్నట్లు మసూద్ తో పాటు ఆయన తండ్రి రాజ్ మహ్మద్ విలేకరులకు తెలిపారు

## నేడు మెగా రక్తదాన శిబిరం

నడికుడ,ఏప్రిల్ 09(ప్రభత వార్త)

:తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా, ఏప్రిల్ 10, 2026న ( భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి) పురస్కరించుకొని నడికుడ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు పూర్తి చేశామని నడికుడ ఎంపీడీవో రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయి ఆధ్వర్యంలో జరుగుతుందని ముఖ్య అతిథులుగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరవుతారని మండల పరిధిలోని గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు మహిళలు యువత రక్తదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రక్తదానం ప్రాణదానం అని , ఒక కుటుంబంలో వెలుగు అని, ఆపదలో ఉన్న వారికి అదే అమృతం అని మీ రక్తదానం ఒకరి ఉనికికి కారణం. అని, "" వెలిగించును ఎందరో జీవితాలలో వెలుగు దీపం,అని ఎంపీడీఓ రామకృష్ణ ప్రకటనలో తెలిపారు.

## బి ఏ ఐ వరంగల్ చైర్మన్‌గా ఎన్నామనేని మనోజ్ రావు ఎన్నిక

ఏప్రిల్ 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:వరంగల్ జిల్లాకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ ఎన్నామినేని మనోజ్ రావు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ( బి ఏ ఐ ) వరంగల్ చైర్మన్‌గా గురువారం ఎన్నికయ్యారు. ఇంతకుముందు ఆయన వరంగల్ జిల్లా జనరల్ సెక్రటరీగా సేవలందిస్తూ, కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారం, సంఘ బలోపేతం కోసం కీలక పాత్ర పోషించారు. ఆయన నాయకత్వం, సేవలను గుర్తించి సభ్యులు ఆయనను చైర్మన్‌గా



ఎన్నుకున్నారు. మనోజ్ రావు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా( బి ఏ ఐ ) ఉపాధ్యక్షులు వేముల సత్యమూర్తి గారికి మరియు తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. మనోజ్ రావు శ్రీ లక్ష్మీ మెటల్స్ అండ్ బిల్డర్స్ సంస్థకు మేనేజింగ్ పార్టనర్‌గా వ్యవహరిస్తున్నారు. పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో జన్మించిన ఆయనకు నిర్మాణ రంగంలో 22 సంవత్సరాల అనుభవం ఉంది. ఈ విస్తృత అనుభవంతో ఆయన అనేక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి, రంగంలో విశ్వసనీయతను సంపాదించారు. మనోజ్ రావు కృషి, నాయకత్వం, సామాజిక బాధ్యతతో వరంగల్ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు కాంట్రాక్టర్లు, సంఘ సభ్యులు మరియు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు

## ఆర్టీసీ నూతన రీజినల్ మేనేజర్ ని కలిసిన రీజియన్ కాంట్రాక్ట్ అసోసియేషన్

ఏప్రిల్ 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ ఎస్. భవానీ ప్రసాద్ ను వరంగల్ రీజియన్ కాంట్రాక్ట్ అసోసియేషన్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్. భవాని ప్రసాద్ మాట్లాడుతూ ఆర్టీసీలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ వర్కర్లు చక్కగా పనిచేసే విధంగా కాంట్రాక్టర్ లు శ్రద్ధ తీసుకోవాలని, వారి సేవల ద్వారా ఆర్టీసీకి మంచి పేరు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కాంట్రాక్ట్ అసోసియేషన్ నాయకులు ఎం. సత్యనారాయణ, ఎన్. ఎల్లస్వామి, ఏ చంద్రశేఖర్, పి. సదానందం, ఎం. విజయ్ కుమార్, రాజిరెడ్డి, ఎం. కుమారస్వామి, పి ప్రకాష్, ఓ. మొగిలి, ఎ. శ్రీనివాస్, పి సీతయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

## ఒకే ఇంటి నెంబర్ ఇద్దరికి కేటాయింపు-

"ధర్మసాగర్, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఒకే ఇంటి నెంబరు ఇద్దరికి కేటాయించిన ఘటన వెలుగులోకి వచ్చింది. గంటే వెంకటయ్య కుమారుడు కీ.శే గంటే సంపత్ భార్య గంటే స్వరూపకు 2016లో గ్రామపంచాయతీ 265/1/2/4 నెంబరు కేటాయించగా, 2025లో అదే ఇంటిని వారి కుమారుడు



గంటే సందీప్ తన పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు.లోన్ కోసం దరఖాస్తు చేయగా, అదే ఇంటి నెంబరు వేరొకరి పేరిట కూడా నమోదు కావడంతో లోన్ తిరస్కరించబడింది. ఈ నెంబరు 2002–2008 మధ్య కొల్లూరి సుశీల పేరిట ఉండి, 2008–2015 వరకు ఖాళీగా ఉండగా,2016లో స్వరూపకు కేటాయించారు.సమస్యపై గంటే సందీప్ గ్రామపంచాయతీ కార్యదర్శి,ఎంపీడీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, కలెక్టర్ ప్రజావాణి వరకు ఫిర్యాదు చేసినా పరిష్కారం లభించలేదని తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ అధికారులు గ్రామపంచాయతీ రికార్డుల ఆధారంగానే రిజిస్ట్రేషన్ చేశామని పేర్కొన్నారు.ఇటీవల డిపిఎల్ఓను సంప్రదించగా సరైన స్పందన రాలేదని కుటుంబ సభ్యులు ఆరోపించారు.పట్టా భూమి ఉన్నప్పటికీ సరైన ఇంటి నెంబరు కేటాయించక గందరగోళం సృష్టించారని,గతంలో సీల్డ్ ఖాళీ స్థలాలకు కూడా నెంబర్లు కేటాయించారని ఆవేదన వ్యక్తం చేస్తూ,అధికారులు స్పందించి మా సమస్యకు పరిష్కారం చూపించి న్యాయం చేయాలని గంటే సందీప్, శ్రీనివాస్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు.

## 420 హామీలు, ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ప్రభుత్వ

"ఏప్రిల్ 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:420 హామీలు 6 గ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది, వాటి అమలును మరిచింది అని ప్రభుత్వం మాజీ చీఫ్ విప్ బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగ, ఆశా వర్కర్లు, అంగన్వాడీ, ఆర్టీసీ ఉద్యోగుల వరకు అన్ని ఉద్యోగ కార్మిక వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను రెండున్నరేళ్లైనా నెరవేర్చలేదు అని అన్నారు. కేసీఆర్ హయాంలో ఆశా వర్కర్లు, అంగన్వాడీలతో సమావేశయ్యారు. వారితో భోజనం చేసి అంగన్‌వాడీల జీతం 4వేల నుండి 7 వేల రూపాయలకు...7 వేల నుండి 10,500 కి పెంచారు. ఆశా వర్కర్ల జీతాలను పెంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ, అంగన్‌వాడీ వర్కర్ల జీతాలను పెంచుతామని హామీలు ఇచ్చింది, ఆ ఇచ్చిన హామీలను నెరవేర్చమని అంటే మాత్రం అరెస్ట్ చేస్తోంది. అంగన్వాడీ , ఆశావర్కర్లకు అండగా బీఆర్ఎస్ నాయకులు ఉంటే వారిపై అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేస్తున్నారు. రాష్ట్రంలో 300 మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆర్టీసీ లాభాల్లో ఉందని అంటున్నారు. వారికి జీతాలు, ఇతర బెనిఫిట్స్ ఇప్పటి వరకు ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ సంఘాలు బంద్ నోటీసులు ఇచ్చారు. విద్యుత్ రంగంలో తెలంగాణను కేసీఆర్ నెంబర్ వన్ గా నిలిపారు. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరాను అందించారు. విద్యుత్ విభాగం 100 ఏండ్ల పండుగ సందర్భంగా విద్యుత్ కార్మిక విభాగం నిర్వహించిన సభలో పాల్గొని స్వరాష్ట్ర వచ్చిన వెంటనే విద్యుత్ ఉద్యోగులకు న్యాయం చేస్తామని అన్నారు. మాట ప్రకారం 26,000 మంది ఆర్టిజన్స్ ని పర్మినెంట్ చేయడంతో పాటు జీతాలు పెంచారు.. కాగా విద్యుత్ ఉద్యోగులు వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రెండు రోజులుగా ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్నారు. వంటావార్పులు చేస్తున్నారు. హనుమకొండ జిల్లా గుండ్లసింగారంకు చెందిన ఆర్టిజన్ పున్నం చందర్ నాలుగు రోజుల క్రితం ప్రమాదవశాత్తు కరెంట్ పోల్ నుంచి కిందపడి చనిపోయాడు. యూనివర్సిటీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ... చట్టంలో పొందుపర్చారు.